*Issued on 19-6-'59*

**Volume. XXII**

**No. 4**

**18th December, 1958.**
**(Thursday)**

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

CONTENTS


| | Pages |
|---|---|
| Messages from the Council | |
| Re: Joint Select Committee to consider the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Bill, 1958 ... | 278–279 |
| Re: The Andhra Pradesh Weights and Measures (Enforcement) Bill, 1958 ... | 279 |
| Business of the House ... | 279–280 |
| Statement on the Report of the Pay Committee ... | 980–284 |
| Government Bills | |
| The Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1958 ... | 284–290 |
| The Hyderabad Corporation (Andhra Pradesh Amendment) Bill, 1958 ... | 290–292 |
| The Andhra Pradesh State Legislature (vacation of seat on simultaneous Membership) Bill, 1958 ... | 293–294 |
| The Andhra Pradesh Commercial Crops (Assessment) Rules, 1958 ... | 294–304 |
| The Andhra Pradesh Land Revenue (Surcharge) Rules, 1958 ... | 304–308 |
| Amendments to the Andhra Land Revenue (Additional Wet Assessment) Rules, 1957 ... | 308–310 |
| Amendments to the Andhra Pradesh General Sales Tax Rules, 1957 ... | 310 |
| The Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 1958 ... | 310–320 |


NOTE: * at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[*Part II – Proceedings other than Questions and Answers*]

## OFFICIAL REPORT

---

*Twenty second day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Thursday, the 18th December, 1958*

The House met at Nine of the Clock

[MR. SPEAKER IN THE CHAIR]

## QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### MESSAGE FROM THE COUNCIL

*Re: Joint Select committee to consider the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Bill, 1958*

*Mr. Speaker* : This is from the Hon. Chairman, Legislative Council :

"I transmit a copy of the following motion passed by the Andhra Pradesh Legislative Council on the 17th of December 1958 concurring with the Assembly in setting up a Joint Select Committee to consider the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Bill, 1958, (L. A. Bill No. 46 of 1958).

*Motion* : That this House concurs with the Assembly in setting up a Joint Select Committee of both the Houses consisting of 32 members, 24 members of the Assembly and 8 members of the Council to consider the Andhra Pradesh Panchyat Samithis and Zilla Parishads Bill, 1958 (L. A. Bill 46 of 1958) and that the following * members of this House be selected to serve on such Joint Select Committee."

1. Sri Sheik Gallb.
2. D. Narayana Reddi.
3. Sri G. Brahmayya.
4. Sri K. Subrahmanyam.
5. Sri M. Anandam.
6. Srimati K. Ramasubbamma.
7. Sri I. Sadasivan.
8. Sri G. Raja Rao.

మీరు కోరినప్రకారం ఆంధ్రప్రదేశ్ పంచాయత్‌సమితిలు, జిల్లాపరిషత్తుల బిల్లును కౌన్సిలువారు ఏవిధమైన సవరణలు లేకుండ అంగీకరించారు. జాయింట్ సెలక్టు కమిటీకి వారి తరఫున ఎనిమిదిమంది సభ్యులను పంపించారు.

## *Re: Andhra Pradesh Weights and Measures Enforcement Bill, 1958*

మిస్టర్ స్పీకర్ : కౌన్సిల్‌నుంచి వచ్చిన మరొక మెసెజ్ ఇది :

"In accordance with the Rule III of the Andhra Pradesh Legislative Council Rules as adopted under clause 2, of Article 208 of the constitution of India, I transmit a copy of Andhra Pradesh Weights and Measures Enforcement Bill of 1958 (L.A. Bill No. 38 of 1958 as passed and agreed to by the Council on the 17th December, 1958 without any amendment and signed by me."

ఇక్కడ pass అయినటువంటి ఆంధ్రప్రదేశ్ వెయిట్స్ అండ్ మెజర్స్ ఎన్‌ఫోర్సుమెంట్ బిల్లును కౌన్సిలువారు ఏవిధమైన సవరణలు లేకుండ ఒప్పుకున్నారు. గౌ. చైర్మన్‌గారు యీ సంగతిని పై message ద్వారా మనకు తెలియజేశారు.

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ : ఒక విషయం ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. 2, 3 అడ్జర్నుమెంటు మోషన్సు వచ్చాయి. కొంతమంది చనిపోయారని, టార్చరు జరిగిందని అందులో వ్రాయడం జరిగింది. ఈ సభ ముగిసేలోపల దీనికి సమాధానాలు చెప్పితే బాగుంటుంది.

*Chief Minister (Sri N. Sanjeeva Reddy)*: All right, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (వత్తెనపల్లి): అధ్యక్షా, Pay కమిటి గురించి నిన్న......

మిస్టర్ స్పీకర్ : వస్తుంది. తమరు దయచేసి కూర్చోండి.

శ్రీ బసవపున్నయ్య (అంగోల్) : గౌరవనీయులైన మంత్రి శ్రీ సంజీవయ్యగారు, గోహత్యా నిషేధపుబిల్లు ఈసమావేశంలోనే వస్తుందని చెప్పారు. సమావేశాలు అయిపోవస్తున్నాయి. ఎప్పుడువస్తుందో చెప్తారా ?

మిస్టర్ స్పీకర్ : ఆసంగతి రేపు చూచుకొందాము.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అధ్యక్షా ! అచ్చు ఒత్తించినకాపీలు ప్రస్తుతం కొద్దిగానే ఉన్నాయి. సభ్యులు ఇళ్ళకువెళ్లేలోపల ప్రింటుఅయి వస్తాయి. అప్పుడు యిస్తాము. ఇప్పుడుఉన్న ఈకొద్దికాపీలు Press కు యిస్తాము.

## STATEMENT ON THE REPORT OF THE PAY COMMITTEE

*Sri N. Sanjeeva Reddy :*

Mr. Speaker, Sir, With your permission I beg to make a statement on the Report of the Pay Committee appointed by this Government last May, copies of which will be made available to all the Members of this House and to the Press within a day or two. I would recapitulate that this Committee was appointed to examine the existing structure of pay scales of employees of Government and Local Bodies, the minimum of whose scale of pay is Rs. 250 or less, but excluding employees in the Industrial Undertakings of Government, with a view to retionalise the existing pay scales and to meet to the extent that the finances of the State permit, the increase in the cost of living which has occured in recent years. I would also recapitulate that the Committee was requested to keep in view the requirements of the Second Five Year Plan on which the future prosperity of the State depends, and to make suggestions for raising additional resources by which the increase in the pay bill of the State could be met.

I am glad to report to this house that the Committee, which included representatives of both the Andhra and Telangana regions as well as the Opposition Party, have made a unanimous report. I would congratulate the Committee on its endeavours and on behalf of the Government, thank them for having rendered their Report so expeditiously.

I shall refer very briefly to the main features of the Report. The Committee has recommended that as regards Class IV servants (who number about 40,000

and whose emoluments prior to 1957 were ranging from Rs. 41-43) the minimum emoluments should be Rs. 56 per month made up of a basic pay of Rs. 26 and Dearness Allowance of Rs. 30. For semi-skilled employees like drivers, the minimum emoluments will be Rs. 71 comprising a basic pay of Rs. 41 with Dearnsss Allowance of Rs. 30. So also in the case of the lowset grade of the clerical staff, the minimum emoluments will be Rs. 84 comprising a basic pay of Rs. 50 and dearness allowance of Rs. 34. I am sure, all the Members will agree that these scales will give some substantial reillef to the low paid sections of Government employees. With these changes the pay scales will compare favourably with most States.

Other features include the following :-

The existing multiplicity of pay scales has been reduced from some hundreds to a bare 33.

Increments will, in all cases, be annual, thus taking account of the increased responsiblities which most of our staff have to incur year after year, instead of bienniel as at present in certain cases.

As regards executive and technical posts, substantial increases in pay have been made taking into account the time and expense which trained personnel have to incur in securing technical qualifications, and also retain them within the State Service.

Rates of Dearness Allowance in all cases have been fixed by taking into account present and prospective increases in the cost of living as well as existing allowances like house rent, which the Committee desired to be merged into one all-inclusive item.

The Committee expects and Government agree that almost all employees will opt to come over to the new scales of pay, thus removing the existing differences between the pay scales in the Andhra and Telangana regions which have been a source of discontent to the staff and of embarrassment to Government. All employees will be given a period of three months to exercise their option between the existing and the new scales of pay. Where they opt for the new scales of pay the initial pay will be so fixed that they do not get

less than their total emoluments under all heads at present. The initial pay will be fixed in the new scales at the next higher stage, and in addition, one increment for every five complete years of service, subject to a maximum of two increments.

I would make special mention of the very considerable relief which will accrue on account of these proposals to Teachers, who, as a class, have been poorly paid in the past, particularly in the case of Aided Schools and Local Bodies whose number is about 70,000. In the proposals of Teachers with Higher and Secondary Grades whether in aided or Local body or Government institution will come under the uniform scales i. e. Rs. 30 to 60, Rs. 45 to 120 respectively.

I may also add to mention that the T. A. in the higher category of Services is reduced and some increase in the T. A. of the low paid staff is afforded.

The present recommendations of the Committee do not cover employees of Local Bodies other than Teachers, regarding whom the Committee will report in due course. The Report of the Committee does not also cover Service Rules and Regulations which are separately being examined by it.

The financial effects of these proposals are likely to be heavy, but Government have decided that these extra commitments should be borne so as to secure relief for the weaker sections of their employees. It is anticipated that the burden on the Exchequer based on averages will be about Rs. 4 Crores, though to start with it will be somewhat less. A small portion of this, estimated at about Rs. 50 lakhs, would be available by way of Central Subsidy. This additional commitment of Rs. 4 crores is over and above the various measures of relief given to nongazetted staff, village officers, teachers, etc., from 1-4-1957 onwards, at cost of over Rs. 2.5 crores per annum.

The existing proposals will come into effect from 1-11-1958 which is the second birth day of the State of Andhra Pradesh.

I would next briefly draw attention of this House to the various measures suggested by the committee for raising the additional resources to meet partially the

outlay involved in its recommendations. These will be found in Chapter XII of the Report. These are being examined by Government. I hope that Hon'ble Members will give Government their full support when concrete proposals of taxation are brought before them.

I also hope the Service will appreciate the decisions taken by Government at considerable strain on the finances of the State and respond with greater effort in all their spheres of activity so that we may reach objectives of our Developmental programmes and thereby help to achieve the prosperity in which they, together with all other citizens of the State, will eventually share.

ఈ రిపోర్టు కొన్ని కాపీలు మాత్రమే ఉన్నాయి. వాటిని పత్రికల వారికి ఇస్తాము. సభ్యులకు వారు ఇక్కడనుంచి తమ ప్రాంతాలకువెళ్ళే లోపలనే కాపీలు అందేటట్లు చూస్తాము. ఫిబ్రవరిలో మనం తిరిగి కలుసుకునే సరికి డబ్బు సంపాదించుకునే ప్రయత్నం చేయవలసియున్నది. ఈరోజున నాలుగు కోట్ల రూపాయల ఖర్చుకు సిద్ధపడుతున్నామంటే ఇవ్వగలిగి కాదు; surplus ఉండి కాదు. ఈ రిపోర్టులో ఒక్క 'కామా' కూడా మార్చకుండా ప్రభుత్వం అంగీకరించింది. గడచిన సంవత్సరం ఇచ్చిన అదనపు కరువుభత్యం మొదలైన వాటికే రెండుకోట్ల రూపాయలు పైచిలుకు ఖర్చు చేశాము. దానికే చాలా కష్టంగా ఉన్నప్పుడు ఇంకా నాలుగుకోట్ల రూపాయిల ఖర్చుకు భారం వహించడం చాలా కష్టమైన సమస్య. Additional taxation వేసుకొనక తప్పదు. మరొకచోటనుంచి ఎక్కడనుంచి తెచ్చి ఇవ్వడానికి మార్గాలులేవు. పన్నులు వేసే విషయమై కమిటీవారు కొన్ని సూచనలు చేశారు. రావి నారాయణ రెడ్డిగారు ఇప్పుడే చెప్పారు. ధనవంతులమీద వేసేపన్నులను కొన్ని సూచిస్తామని. తప్పకుండా సూచించవచ్చును. ఇప్పుడే అక్కరలేదుకూడా; 10. 15 రోజులలో సూచించినా ఆనందంగా అంగీకరిస్తాము. అయితే వారి ఆస్తి వీరి ఆస్తి పుచ్చుకోవాలనే పద్ధతిలో కాక ఆచరణ యోగ్యమైన సలహాలిస్తే అంగీకరిస్తాము. ఏమైనా ఈ సిఫార్సులను అమలు చేయవలసియున్నది. ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయంకాదు. తక్కువ జీతభత్యాలున్నవారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో అందరుకలిసి చేసిన ఈ కృషిని నేను అభినందిస్తున్నాను.

ఈకమిటీలో ప్రభుత్వంతో సంబంధం ఉన్నవారున్నారు; అనుభవజ్ఞులున్నారు; అటునైపునుంచి సుందరయ్యగారున్నారు. వారందరు కలిసి ఒక చక్కటి నివేదికను తయారుచేశారు. రోజులేకాదు, కొన్ని నెలలు కష్టపడి ఎంతో

material gather చేసి చక్కటి రిపోర్టును తయారుచేశారు. ప్రభుత్వం దీనిని అంగీకరించకపోవడానికి కారణాలు లేవు. ఇబ్బందులున్నమాట నిజం. ఈ అదనపు ఖర్చుకు కావలసినడబ్బు సంపాదించడానికి మనం ప్రయత్నంచేయాలి. ఈ సందర్భంలో ఫిబ్రవరి సమావేశంలో ప్రభుత్వం తెచ్చే ప్రతిపాదనలను బలపరచాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి (వెంకటగిరి-జనరల్) : అధ్యక్షా, ఇపుడు ముఖ్యమంత్రిగారు చెప్పినదానిలో Work charged establishment విషయం ఏమైనా ఉన్నదా ?

మిస్టర్ స్పీకర్ : దీనిపై పరకమైనచర్చ ఇక allow చేయను. రిపోర్టు సభవారిముందు ఉన్నది. చదువుకోనండి, ఉద్యోగస్థుల ఇతరుల reaction ఎలా ఉంటుందో చూడండి. ఇపుడు ఈవిషయమై ఏమీ allow చేయను.

## GOVERNMENT BILLS

### *Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1958*

*The Minister for Finance* (*Sri K. Brahmananda Reddi*) Mr. Speaker, Sir, I beg to move: "That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1958 be read a first time."

*Mr. speaker*: Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, Appropriation Bill సమయంలో Accounting ఎట్లా చేయాలనే విషయమై తప్ప సాధారణ grievances గురించి చెప్పను. Pay Committee నిర్ణయాలపై ముఖ్యమంత్రిగారు ప్రకటన చేసినందుకు అభినందిస్తున్నాను. ఏవిధంగా నాలుగుకోట్ల రూపాయలు—

మిస్టర్ స్పీకర్ : అవి అన్నీ ఇప్పుడు చెప్పవద్దు. Appropriation Bill కు సంబంధించిన విషయాలు కావు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Accounting గురించి నేను చెబుతున్నాను. 1957-58 వ సంవత్సరపు contingency account ఇందులోనికి అనువర్తిస్తున్నాము అని చెప్పారు. ఈ అదనంగా అయే నాలుగుకోట్ల ఖర్చు main budget లోనికి రాదు; సప్లిమెంటరీ బడ్జెటులోనికి వస్తుంది. అయితే ఈ విషయాలను సమగ్రంగా ఆలోచించి అనువర్తింపులో వచ్చే ఇబ్బందులను ఆలోచించి న్యాయంచేయవలసి యున్నది. ఈ ఖర్చును రేపువచ్చే బడ్జెటులో తీసుకురావాలని చెబుతున్నాను. ఈ నాలుగుకోట్ల రూపాయల ఆదాయము

కొరకు మనం ప్రయత్నం చేయవలసి యున్నది. వారి జీతాలు పెంచడంవల్ల నాలుగు కోట్లురూపాయలు ఖర్చు అయినది. కాబట్టి పన్నులువేస్తున్నాము అని—

మిస్టర్ స్పీకర్ : ఆ సంగతి ఎత్తవద్దు. వారికి నామోషీ కనుక, వారికి కష్టం కనుక - అంటూ ఆ గొడవ ఏమీవద్దు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య; ఈ ఒక్క వాక్యంచెప్పి పూర్తిచేస్తాను. వారి జీతాలకై ఈ పన్నులు వేశామని కాక అభివృద్ధికి పన్నులు కావాలని చెప్పవచ్చును. కొన్ని సందర్భాలలో ఆశ్చర్యంవేస్తుంది.

మిస్టర్ స్పీకర్ : ఆ ఆశ్చర్యం ఏమిటో చెప్పండి

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Contingeney Account లో నుంచి తీసుకున్నడబ్బును budget వచ్చినపుడు adjust చేయకుండా ఇందులో adjust చేస్తున్నామని చెప్పడం వల్ల Contingeney సమస్య ప్రతిసారి రావడం జరుగుతున్నది. No. 2 Item- First page- A few new service schemes sanctioned during the year 1957-58 for which advances from the contingency fund were sanctioned that year but supplementary grants could not be obtained from the Legislature· తరువాత budget వచ్చినపుడు ఎందువల్ల తీసుకురావడానికి వీలులేకపోయింది ? Account లో వ్రాశామని అన్నారు: New service create చేశామని అన్నారు. ఎందువల్ల budget లో తీసుకురాలేదు. ఇందులో ఒక account చూపిస్తాను. Page 7 Public Health Account లో—

మిస్టర్ స్పీకర్ : ఏమిచేయమంటారు? అంతా అయిపోయిందికదా- మీరు pass చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Accounting procedure లో వచ్చిన పొరపాట్లను గురించి చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు మాట్లాడేదానిలో ఒక object ఉండాలి. మీదగ్గరకు సప్లిమెంటరీ డిమాండ్సు వచ్చాయి. అదిలోపం, ఇదిలోపం అని అంటే అర్థం ఏమిటంటే ప్రభుత్వం ఏమైనా సవరించుకుంటారేమోనని. అందు చేత ఆ అవకాశం తీసుకొని general administration మీద చెప్పవచ్చును. ఇపుడు ఏమిచేస్తారు- అవన్నీ pass అయిపోయినాయి. ఈ బిల్లు మీద exact opinion ఏమైనా ఉంటే చెప్పాలి. I am not going to allow to reopen the whole supplementary budget and go on criticising it· ఎప్పుడో తప్పు

చేశామంటే ప్రయోజనంలేదు. We are wasting our time, you are a senior member; you know every thing. Do not waste your time.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Grants merit మీదనే కాకుండా- ఇవ్వవచ్చునా ఇవ్వకూడదా అనే విషయంమీద కాకుండా- accounting లో ఉన్న పొరపాట్లు గురించి, వాటిని దిద్దుకోడానికి అవకాశాలున్నాయి కాబట్టి చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడుకూడా దిద్దుకోడానికి అవకాశాలున్నాయి అని అంటారా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఉన్నాయి. గ్రాంట్సులో Public Health క్రింద Village Housing Project Scheme అనిఉన్నది. అదే 19 వ పేజీ account లో ఇచ్చారు. అంటే repeat అయిందన్నమాట. డబ్బు క్రొత్తగా అడుగుతున్నది కాదు. రెండు accounts లో అదే మొత్తం ఎందుకు చూపించారని నా ప్రశ్న. Aviation కు చెందిన account కు miscellaneous కు తీసుకు పోతున్నాము అన్నారు. Aviation లో అపుడు వ్రాయడానికి కారణాలు ఏమిటి? ఇపుడు miscellaneous లో వ్రాయడానికి కారణం ఏమిటి?

ఏమైనా అవాంతర పరిస్థితులువస్తేతప్ప contingencies fund లో నుంచి డబ్బు తీయగూడదు. క్రిందటి సంవత్సరపు accounts లోనే భర్తీ చేయలేక ఖాళీగా ఉంచినారు. ఆ ఖాళీని పూర్తి చేసుకొనడానికి ప్రయత్నించకపోతే నష్టము కలుగుతుంది. అందుచే budget చేయునపుడు పొరపాట్లు జరుగకుండా చేయాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): అధ్యక్షా, ఈ Appropriation Bill మీద 2, 3 విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకొనిరాదలిచాను. Industries departmentకు సంబంధించిన supplementary grants విషయంలో Telco Company నుంచి మన ప్రభుత్వమునకు రావలసిన వాటాను పెంచుతూ వుంటే 9 లక్షలుపెట్టి వాటాలు కొనడానికి కేటాయించింది. మనదగ్గర తగినంత డబ్బు లేకపోవుటచే మనము యితరులకు మన పరిశ్రమలను యివ్వవలసిన పరిస్థితి ఏర్పడినది. మన Table మీద పెట్టబడిన Public Accounts Committee Report లో ఈవిషయం చెప్పబడింది. ఆన్ బెస్టాస్ కంపెనీకి 3 లక్షలు పెట్టుబడి పెట్టటానికి బిర్లా తయారైనాడు. మనం పెట్టుబడి పెట్టలేనికారణముచేత బిర్లాకు తక్కువ మొత్తములో ఇచ్చుకొనవలసి వచ్చింది. T. N. Venkata-Subbareddy గారి అధ్యక్షతన సమావేశమైన కమిటీ రిపోర్టులో యితర

రాష్ట్రాలలో లాభసాటిగా వున్నప్పటికి, మనము వారికి పెట్టుబడిపెట్టి ఆ వచ్చిన లాభముతో మనపరిశ్రమలను నడిపించుకోవాలని వ్రాశారు. మనము Telco Company లో కొనబోతున్న Shares 100 రూ॥లు వుంటే 100 రూ॥ లకు కొనుక్కోవడములో తప్పేమీలేదు. కాని కొనిన తరువాత ఎప్పుడు లాభసాటిగా వుంటే అప్పుడు అమ్మి, ఆ లాభాన్ని మన పరిశ్రమలలో ఉపయోగించుకోనడం మంచిది ఈసూచనను ప్రభుత్వము దృష్టిలో వుంచుకోవలెనని నా మనవి. మంత్రి బ్రహ్మానందరెడ్డిగారు Council లో మాట్లాడుతూ తుంగభద్ర ఎగువకాలువ విషయము రెండు phase లుగా పూర్తి స్కీమును అంగీకరించిందని దానిని అమలు పరచేటప్పుడు మొదటి phase 12 కోట్లు, రెండవ phase 9 కోట్లు అని చెప్పినట్లు పత్రికలలో చూచాము. కాని నిన్న ఉదయము Irrigation మంత్రిగారు అది ఇంకా సంప్రతింపులలో వున్నట్లు చెప్పడము జరిగింది. నిన్న ఉదయము ఇంకా committee మీటింగులు వుండటముచే నేను ఇక్కడ వుండడానికి అవకాశము లేకపోయింది. ఇదివరకు రెండు phase లుగా అంగీకరించినట్లు మంత్రిగారు చెప్పారు. ఈ విషయాన్ని గురించి final గా Planning Committee తో discuss చేసి వచ్చారు. కాబట్టి దాని తుదినిర్ణయ మేమిటి? ఇంకా correspondence లో వుందా? వంశధార విషయములో కూడ investigation పూర్తిఅయినదని అన్నారు. దానినికూడ త్వరగా sanction చేయించుకొనడానికి ప్రయత్నించవలెను. Orissa Government తో ఇబ్బందులేమైనా వున్నట్లయితే కేంద్రప్రభుత్వంవారి arbitration కు వదలి ఆపనికూడ ఆరంభించేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. రెండవ పంచవర్ష ప్రణాళికలో యిచ్చిన మొత్తాన్ని మనము ఉపయోగించుకోలేని పరిస్థితిలో ఉన్నాము. తెలంగాణాలో పోచంపాడుప్రాజెక్టు చాల ముఖ్యమైనది. దానిని దశలవారీగా తీసుకోవాలి; మొదటి దశలో 14 కోట్ల రూపాయలతో 4 లక్షల ఎకరాలు సాగులోనికితేవచ్చు కనుక దానిని కూడ రెండవ పంచవర్ష ప్రణాళికలో ఆరంభించేందుకు కేంద్రప్రభుత్వ అంగీకారం పొందాలి. Supplementary demands విషయములో ఒక ముఖ్య విషయం మంత్రిగారి దృష్టికి తేదలచుకొన్నాను. Budget లో కేటాయించిన పూర్తికాని కార్యక్రమాల డబ్బును token grant గా అడుగుతున్నారు. బడ్జెట్ లో sanction చేసిన మొత్తములో మిగిలిన డబ్బు క్రొత్త స్కీములకు ఖర్చుపెట్టేదాని కొరకు అనుమతి అడుగుతున్నారు. ఈ సాంప్రదాయాన్ని తప్పించాలని కోరుతున్నాను. మనము మార్చి నెలలో కొన్ని స్కీములకు ఖర్చు పెట్టాలని pass చేశాము. ఆ డబ్బు ఎందుకు మిగలవలసివచ్చింది? మిగిలితే 2%, 5% మిగలవలెనుకాని ఇంతఎక్కువ మిగలడానికి అవకాశములేదు. పాతస్కీములు మొదలుపెట్టినవి ఆపుచేసి మిగిలిన డబ్బును క్రొత్తస్కీములకు ఖర్చుపెట్టడము న్యాయముకాదు. మిగిలినదానిలో నే

ఖర్చుపెడతామనే భావము పోవలసివుంటుంది. ఈ విషయము 2, 3 సారులు public accounts కమిటీలో చర్చలోనికి వచ్చింది. శాసనసభ ముందు ఒక నిర్ణయము చేయడము ఆచరణలో ఇంకొక విధముగా జరగడము తటస్థిస్తోంది. శాసనసభ ఒక్క P. W. D. లోనే 400 items sanction చేసినది. కొన్నిటికి ఖర్చు పెట్టడం, కొన్నిటికి ఖర్చుపెట్టకపోవడం జరిగింది. Sanction చేయని స్కీములకుకూడ ఖర్చుపెట్టడం జరిగింది. అటువంటి గొడవలు లేకుండా ఖర్చు పెట్టుట మంచిది. క్రొత్త స్కీములు వచ్చినపుడు అదనముగా డబ్బునుచూడాలి. ఏదయినా ఒకస్కీముకు ఖర్చుపెట్టలేకపోతే details తోసహా supplementary grants లో వచ్చినపుడు చెప్పవలసి వుంటుంది. General గా చాలమంది సభ్యులు మాట్లాడారు. ప్రత్యేకంగా వాటిని గురించి నేను మాట్లాడవలసిన అవసరం లేదని భావిస్తూ విరమిస్తున్నాను.

*Mr. Speaker:* The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1958, be read a first time."

The motion was adopted.

*Sri K. Brahmananda Reddy :* Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1958, be read a second time."

*Mr. Speaker :* The question is :

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1958, be read a Second time."

The motion was adopted.

*Mr. Speaker :* I now put all the clauses of the Bill to the vote of the House.

The question is:

"That clauses 2 (together with the schedule) and 1 (short title) and the preamble do stand part of the Bill."

The motion was adopted.

Clauses 2 and 1 and the preamble were added to the Bill.

*Sri K. Brahmananda Reddy :* Sir, I move :

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1958, be read a third time."

*Mr. Speaker :* Motion moved.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Accounting లో తప్పులున్నాయని, accountancy లో తప్పులున్నాయని గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. తప్పులు ఏమీ లేవు. మనకు consolidated fund వుంది. Contingencies fund interest లాంటిది. దానిలోనుంచి అవసరమైనపుడు తీసుకొంటూవుంటారు. మరల వేస్తారు. కేంద్రప్రభుత్వానికి 14, 15 కోట్ల రూ॥ లు వుంది. బొంబాయి ప్రభుత్వానికి 3 కోట్లు, 3½ కోట్లు వున్నది. మనకు 60 లక్షలు మాత్రమేవుంది. దీనిలో చిక్కు వున్నట్లు ఏమీ నాకు కనపడడంలేదు. సుందరయ్యగారు మాట్లాడుతూ 'Tata locomotives' లో ఇన్‌వెస్టుమెంటు గురించి కొంచెము information కావాలనిచెప్పారు. 'Tata locomotives' లో మనకు 26 వేల shares వున్నవి. అవి చాల మంచిషేర్లు. 9% dividend కూడ వస్తుంది. అటువంటి దానిలో 7 కోట్లనుంచి 10 కోట్లకు పెంచుకోవాలన్నపుడు మనకు వున్న దానిప్రకారం అదనముగా ఇస్తామన్నారు. ఇప్పుడు 5 షేర్లువుంటే 3 షేర్లు అదనముగా ఇస్తామన్నారు. ఆ investment మంచిది కాబట్టి ప్రభుత్వం ఆ advantage ని తీసుకొంటున్నది. అమెరికాలో 100 రూపాయలు share value వున్నది. ఈ రోజున రూ. 158 లపైన అమ్ముతున్నది. మన పరిశ్రమలకు డబ్బు అవసరమైనపుడు మనము వాటిని అమ్ముకొని ఆ డబ్బును ఖర్చు పెట్టవచ్చును. దానివల్ల మనకు ఇబ్బంది ఏమీలేదు. మన state లో వున్న industries ను suffer చేయించి ఇంకొకచోట లాభము వస్తూవుంటే అక్కడ investment చేయడము అనేమాటే లేదని మనవి చేస్తున్నాను.

ఇది లాభసాటి పెట్టుబడి కాబట్టి, యేరోజునైనా అమ్ముకోడానికి అధికారం వుంది కాబట్టి, యీ కార్యక్రమం తలపెట్టామని మనవిచేస్తున్నాను. తుంగభద్ర ఎగువ కాలువ గురించి ఇక్కడా, కౌన్సిలులోనూ యిదివరకు చెప్పాను. "దానిని రెండు దశలుగా చీలిస్తే ఆంధ్రకూ మైసూరుకూ తగాదా వచ్చే అవకాశం వుంటుంది కనుక మేము అంగీకరించము" అని మన ప్రభుత్వం protest చేసినది "రెండు దశలలో జరిగినప్పటికీ మొత్తం స్కీమును మీరు ఒప్పుకోవాలి" అని కూడా మన ప్రభుత్వం చెప్పింది. "ఈ స్కీమును రెండు దశలలో జరపడానికి ఒప్పుకుంటున్నాము" అని వారు చెప్పారు. మన డబ్బును బట్టి, వారు యిచ్చే సహాయమునుబట్టి యీ కార్యక్రమం యెంతవరకు సాగుతుందో ముందు చూసుకోవలసి వుంది. వంశధార సంగతికూడా మనవి చేశాను. వంశధార మన చేతిలోలేదు. ఇది దాదాపు 13 కోట్లరూపాయల స్కీము: రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చబడినది. Dam ఎక్కడ వుండాలి? గుడారి వద్దనా, గొట్టవద్దనా అనే స్థలనిర్ణయంలో భేదాభిప్రాయం యేర్పడినందున Central Water Power Commission వారే దానిని విచారణ

చేస్తున్నారు. వారి రిపోర్టుకూడా తయారుగా వుందనుకుంటాను. వారి నిర్ణయాల ప్రకారం అదికూడా నిర్మించవచ్చు. శ్రీ సుందరయ్యగారు చెప్పినట్లు శాసనసభ ఆమోదించిన ప్రకారం యేయే పద్దులపై ఖర్చుపెట్టాలో ఆయా పద్దులపై ఖర్చుపెట్టడానికి ఆక్షేపణలేదు. ఈ కార్యక్రమం అమలు జరిపేటప్పుడు అది కోట్లపైన, లక్షలపైన జరిగే వ్యవహారం కాబట్టి అనుకున్నంత కార్యక్రమం జరుగక కాని, యితర కారణాలవల్ల గాని మిగులు ఏర్పడుతుంది. దానిని యితర పద్దులకు మార్చడానికి చూడవచ్చును. అంతేకాని శాసనసభ ఆమోదించిన కార్యక్రమానికి వ్యతిరేకంగా వేరే కార్యక్రమం అమలు జరుపాలనే ఉద్దేశం యీ ప్రభుత్వానికే కాక యే ప్రభుత్వానికి వుండడానికి వీలులేదు మనం లక్షరూపాయలు ఒక స్కీములో ఖర్చుపెట్టాలంటే కొన్ని కారణాలవల్ల 90 వేల రూపాయలు మాత్రమే ఖర్చయి మిగతాది మిగలవచ్చు. ఆ మిగిలిన డబ్బును యింకో స్కీముకి divert చేసుకోవచ్చును. అది క్రమేణా తెలుస్తుంది కాని యిప్పుడే తెలియదు. ఈ బిల్లును ఆమోదించవలెనని కోరుచున్నాను.

*Mr. Speaker :* The question is:

"That the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 1958, be read a third time."

The motion was adopted.

## *The Hyderabad Municipal Corporation (Andhra Pradesh Amendment) Billl, 1958.*

*The Minister for Local Administration (Sri D. Sanjivayya) :* Sir, I beg to move :

"That the Hyderabad Muncipal Corporation (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a first time."

*Mr. Speaker :* Motion moved.

శ్రీ డి. సంజీవయ్య : అధ్యక్షా, సికింద్రాబాదు మునిసిపలు కార్పొ రేషనులో ఒక చిన్న ఉప ఎన్నిక వచ్చింది. దానిలో ఒక అభ్యర్థి నామినేషన సరిగాలేదని Returning Officer త్రోసిపుచ్చారు. అతనికి చట్ట ప్రకార సికింద్రాబాదు జిల్లా జడ్జి దగ్గర అపీలు చేసుకునే హక్కు వుంది. అది ఏప్రి 29 వ తేదీని తిరస్కరించబడినది. ఏప్రిలు 28 వ తేదీని కోర్టులు మూ వేయడంవల్ల మరల కోర్టులు తెరిచేవరకూ ఆయనకు అవకాశం యి వలసి వచ్చింది. ఏప్రిలు మొదటి తేదీనుండి అక్కడ జిల్లాజడ్జి స్థా

రద్దయిపోయి Chief Judge, City Civil Court, Secunderabad అనే యింకో కోర్టు అక్కడికి వచ్చింది ఆయనదగ్గరకుపోయి appeal file చేశాడు. "నేను జిల్లా జడ్జిని కాదుకనుక ఈ Act ప్రకారం నాకు Jurisdiction లేదు." అని ఆయన త్రిప్పికొట్టేశాడు. అందువల్ల వారికి jurisdiction వుండేటట్లు Chief Judge, Court of Small Causes, Hyderabad కీ, సికింద్రాబాదుకీ చేస్తే బాగుంటుందని యీ చిన్న సవరణబిల్లు ప్రవేశపెడుతున్నాను ఈ శాసనసభ prorogue చేయబడినతరువాత Weights and Measures గురించి, Sales Tax గురించి, Khadi and Cottage Industries గురించి Ordinances జారీచేయబడినవి. ఇది కూడా అవసరమైనది. రెండుసార్లు ఎన్నికలు వాయిదా పడినవి. 24-5-1958 తేదీని జరుగవలసిన ఉప ఎన్నిక 17-7-1958 తేదీకి వాయిదాపడి, మరల వాయిదా పడినది. ఇంకా ఆ ఉప ఎన్నికను వాయిదా వేయడం న్యాయంకాదనీ, త్వరగా జరిపించాలని న్యాయశాఖవారు సలహా యిచ్చినందువల్ల ordinance జారీచేయబడ్డది. వేరే దురుద్దేశం ప్రభుత్వానికి లేదు. శాసనసభ అధికారాన్ని ధిక్కారముచేయాలని కూడా ప్రభుత్వ ఉద్దేశం కాదు అందుచేత యీబిల్లును ఆమోదించాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఈబిల్లు Merit మీద మాట్లాడడంలేదు శాసనసభను రద్దుచేసిన తరువాత Ordinance యివ్వడం సరేకాని శాసనసభ సమావేశాన్ని పిలిచినతరువాత కూడా Ordinance యివ్వడం అన్యాయం. అది సరియైన procedure కాదు. అట్లాంటివి చేయకుండావుండాలని ప్రభుత్వాన్ని హెచ్చరించాలి.

*Mr. Speaker :* The question is:

"That the Hyderabad Municipal Corporation (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a first time."

The motion was adopted.

*Sri D. Sanjivayya :* Sir, I beg to move:

"That the Hyderabad Muncipal Corporation (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a second time."

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is:

"That the Hyderabad Municipal Corporation (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a second time."

The motion was adopted.

*Mr. Speaker:* The question is:

" That clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

*Mr. Speaker:* The question is:

" That clause 3 do stand part of the Bill."

The motion was adopted.

Clause 3 was added to the Bill.

*Mr. Speaker:* The question is:

" That clause 4 do stand part of the Bill."

The motion was adopted.

Clause 4 was added to the Bill.

*Mr. Speaker:* The question is:

" That clause 1 do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

*Mr. Speaker :* The question is:

" That preamble do stand part of the Bill."

The motion was adopted.

Preamble was added to the Bill.

*Sri D. Sanjivayya :* Sir, I beg to move:

"That the Hyderabad Municipal Corporation (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a third time and passed."

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is:

"That the Hyderabad Municipal Corporation (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a third time and passed."

The motion was adopted.

*The Andhra Pradesh State Legislature (Vacation of seat on Simultaneous Membership) Bill, 1958.*

*The Minister for Revenue (Sri K. Venkata Rao) :* Sir, I beg to move :

"That the Andhra Pradesh State Legislature (Vacation of seat on Simultaneous Membership) Bill, 1958, be read a first time."

*Mr. Speaker :* Motion moved.

శ్రీ కె. వెంకటరావు : అధ్యక్షా, ఇది అందరికి తెలిసిన Formal Bill. రెండు సభలలోను ఒకేమాటు సభ్యత్వం ఉండకూడదనేది ఇందులోని Point అంతకంటె ఏమీలేదు. దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను.

*Mr. Speaker :* The question is:

"That the Andhra Pradesh State Legislature (Vacation of seat on Simultaneons Membership) Bill. 1958, be read a first time"

The motion was adopted.

*Sri K. Venkata Rao :* Sir, I beg to move:

"That the Andhra Pradesh State Legislature (Vacation of seat on Simultaneous Membership) Bill, 1958, be read a second time."

*Mr. Speaker :* Motion moved.

(Pause)

*Mr. Speaker :* The question is :

"That the Andhra Pradesh State Legislature (Vacation of seat on Simultaneous Membership) Bill, 1958, be read a second time."

The motion was adopted.

*Mr. Speaker :* The question is :

"That clauses 2 to 5 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 2 to 5 were added to the Bill.

*Mr. Speaker:* The question is :

"That clause 1 do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 was added to the Bill.

*Mr. Speaker:* The question is :

"That preamble do stand part of the Bill."

The motion was adopted.

Preamble was added to the Bill.

*Sri K. Venkata Rao :* Sir, I beg to move :

"That the Andhra Pradesh State Legislature (Vacation of seat on Simultaneous Membership) Bill, 1958, be read a third time and passed."

*Mr. Speaker:* Motion moved.

(*Pause*)

*Mr. Speaker :* The question is:

"That the Andhra Pradesh State Legislature (Vacation of seat on Simultaneous Membership) Bill, 1958, be read a third time and passed."

The motion was adopted.

## *The Andhra Pradesh Commercial Crops (Assessment) Rules, 1958*

*Mr. Speaker :* Commercial crops కు సంబంధించిన Rules ఉన్నాయి.

శ్రీ కె. వెంకటరావు : నేను ఇదివరకు ఆ Rules ను సభముందు పెట్టినాను. కొన్ని సవరణలు వచ్చాయి. ఇప్పుడు వాటికి సంబంధించినవాడు చెబితే అవి కూడ పూర్తిచేసుకొందాము.

మిస్టర్ స్పీకర్ : సవరణలు ఉన్న Rules ను ముందు చర్చిద్దాము.

### *Rule .3*

శ్రీ యమ్. నాగిరెడ్డి (మాచెర్ల) : అధ్యక్షా, ఈ rules ను తీసుకొనిరావడము చాలా late అయిందని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఆక్టు పాస్ అయి rules చాలా ఆలస్యముగా వచ్చేసరికి, యీ మధ్యకాలములో వేరుశెనగ పైరు వేయడము, పంట కోయడము జరిగిపోయినవి. కొన్నిచోట్ల పంటలు పోయినవి. అసలు పైరు కోయడానికి 15 రోజులు ముందుగా, పంట పోయిన పరిస్థితులలో remission కు దరఖాస్తులు పెట్టుకోవాలని ఇప్పుడు rules చేసినారు కాబట్టి,

remission పెట్టుకొనడానికి యిప్పుడు అవకాశము లేకపోవడంవల్ల రైతులకు చాలా నష్టము కలిగినది.

మిస్టర్ స్పీకర్ : బిల్లు ఎప్పుడు pass అయింది ?

శ్రీ యమ్. నాగిరెడ్డి : వేరుశనగపైరు వేయకముందే. అనగా పోయిన session లో పాసయింది.

శ్రీ కె. వెంకటరావు : అందుకనే ఈరూల్సు యిప్పుడు తెచ్చినాము. అప్పుడు session 14 రోజులలో adjourn అవడంవల్ల టైము చాలిందికాదు అందుచేత ఈ session లో పెట్టినాము.

మిస్టర్ స్పీకర్ : మీ ఆలస్యమేమీ లేకుండా త్వరగానే పెట్టారా ?

శ్రీ కె. వెంకటరావు : అవును.

శ్రీ యమ్. నాగిరెడ్డి : ఇక రెండవ విషయ మేమంటే rules తెచ్చాక ఒక difficulty arise అవుతున్నది. సాధారణముగా Village Officers పొలము మీదకువెళ్ళి ఎవరు ఏపైరు వేశారో, అది ఏవిధముగా పండిందో చూడకుండా ఏ బజార్లలోనో కాలక్షేపముచేసి అడంగల్ పూర్తిచేసి రైతుపై demand notice జారీచేస్తారు. 2 ఎకరములు పైరువేస్తే 4 ఎకరములని తప్పుడు వ్రాతలు వ్రాయడమువల్ల రైతులలో చాలా ఆందోళన కలుగుతున్నది. అందుచేత రైతు పైరువేయగానే ఆ వివరములను ఒక జాబితాగా తయారుచేసి Village Officers రైతుకు యిస్తే రైతులలో confidence వుంటుంది. లేనియెడల అనవసరముగా హెచ్చు శిస్తులు కట్టుకొనవలసి వస్తున్నది. ఈ విషయమై appeal చేసుకొనడానికికూడ వీలుకాదు. అందుచేత యీ విషయమై rules తీసుకొని రావాలని ప్రభుత్వమునకు విజ్ఞప్తిచేస్తున్నాను. Surcharge విధించినప్పుడు cesses వేయడానికి వీలులేదని స్పష్టముగా బిల్లులోనే తీసుకొనిరావడము జరిగింది. ఈ వ్యాపారపంటలపై పన్ను అధికముగా వుందనే ఆందోళన వున్నది. చాలారకముల పన్ను వేయడమువల్ల 50 రూపాయలు పన్నుచెల్లించే రైతు ఇప్పుడు 150 రూపాయలు చెల్లించవలసి వస్తున్నది. అందుచేత వ్యాపార పంటలను, యితర వరి మొదలగు పంటగానే పరిగణించి, భూమిశిస్తువలె వీటిపై పన్ను వేయడము మంచిదని ప్రభుత్వదృష్టికి తెచ్చినాము. కాని ప్రభుత్వానికి మెజారిటీ వున్నది కాబట్టి బిల్లు pass అయిపోయింది. ముఖ్యముగా ఈ వ్యాపారపంటలలో పొగాకుపై Central Tax ఒకవైపు, Excise Tax యింకొక వైపు మొత్తముకలిసి పుట్టికి 200 రూపాయల వరకు పన్ను వేస్తున్నారు. ఆ పన్నులుకాక యిప్పుడు యిది తీసుకొనివచ్చారు. ఇప్పుడు యీ పొగాకు

పంటలో, నాటుపొగాకు అయితే 4 రూపాయలు, దొరపొగాకు అయితే 3 రూపాయలనీ, దానికితోడు 1-0-0 కు 0-5-0 cess వేయడము జరుగుతున్నది. అందుచేత నా సవరణను explanation గా అయినా పెట్టి "Special assessment under this Act dose not include cesses" అని సవరించి. యీ cesses లను పూర్తిగా తీసివేయడానికి మంత్రిగారు సానుభూతితో ఆలోచించాలని కోరుచున్నాను. ఇప్పుడు యీ శిస్తులు rationalise చేయడానికి ఒక కమిటీ వేసారుకూడ. అప్పుడు ఈ rationalisation వస్తుందికాబట్టి యీ లోపల cesses వేయవద్దని, నా సవరణను ఆమోదించాలనీ కోరుచున్నాను. Sir, I move the following amendment— "Add the following Explanation to Rule 3:—

*Explanation :* Special assessment under the Act does not include 'cesses ;'

*Mr. Speaker:* Amendment moved:

శ్రీ బి. వి. శివయ్య (మార్టూరు) : అధ్యక్షా, గ్రామాధికారులు వ్రాసిన పైరువారీ తప్పుడు లెక్కలను ఆధారముగా చేసుకొని commercial crops మీద పన్ను విధించడమువల్ల రైతులకు చాలా అన్యాయము జరుగుతున్నదని పెక్కుమంది సభ్యులు యీ చర్చలో చెప్పినారు. అందుచేత ఈ పొగాకు పంట రైతులు ఎవ్వరెంతెంత వేసినదీ గ్రామాధికారులు ముందుగానే declaration యివ్వాలి. అదే విధముగా ఇతర Commercial crops విషయంలో ఇటువంటి declaration యిస్తే రైతులకు అన్యాయము జరుగదు. ప్రభుత్వానికికూడ ఖచ్చితమయిన లెక్క దొరుకుతుంది. ఈ సెస్సులు విధింపు విషయములో గుంటూరుజిల్లా కలెక్టరుకు ఒక అనుమానం వచ్చింది అసలు యీ cesses వేయవచ్చునా వద్దా అనీ, తరువాత collect చేయవద్దని ఆర్డర్లు ఇచ్చినారు. ప్రభుత్వము రు. 1-0-0 కు 0-5-0 cess వసూలు చేయాలని orders యిచ్చినందున యీ cesses collect చేస్తూవున్నారు. ఎకరమునకు. 1-0-0, 2-0-0, 4-0-0 లేక 6 రూ॥లు వరకు శిస్తువసూలుచేసి మళ్ళీ. 1—0—0 కు 0-5-0 cesses వసూలు చేయడమువల్ల మాటికి 30 రూపాయలు వంతున జాస్తీగా తెలియకుండానే పన్ను పడుతున్నది. ఇది చాలా ఎక్కువగా వున్నది.

శ్రీ కె. వెంకటరావు : పన్నుభారము ఎక్కువగా వున్నదని అనడము బాగానేవుంది. కాని తెలియకుండానే వేస్తున్నారు అంటున్నారు.

శ్రీ బి. వి. శివయ్య : బిల్లు శాసనసభలో తెచ్చినప్పుడు, cesses కూడ వుంటాయని చెప్పలేదు. అందువలన శిస్తుతగ్గితే పన్నుభారము కొంతతగ్గుతుంది.

ఇది indirect గా తెలియకుండా వచ్చిన పన్ను కాబట్టి దానిని తగ్గించాలని కోరు చున్నాము.

శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు: అధ్యక్షా, On a point of information, Sir. ఈ commercial crops విషయములో 5 (2) లో 1/4 కంటె తక్కువగా వుంటె complete remission అని అన్నారు. 1/4 ఉంటే remission ఏమీలేదు అన్నారు.

మిస్టర్ స్పీకర్ : We are only in Rule (3) అది వచ్చినప్పుడు మీరు చెప్పవచ్చును.

శ్రీ కె. వెంకటరావు : ఒక విషయము నేను చెప్పవలసి వున్నది. Land revenue మీద cess ఉన్నదనే విషయం అందరికీ తెలిసినదే. ఎవరికి తెలియకుండా ఏమీ జరుగలేదు. క్రిందటిసారి కూడ ఈ point వచ్చింది. Land surcharge rules లో cesses లేవని definite గా వ్రాసినాము. మిగిలిన వాటి గురించి ఏమీ వ్రాయలేదంటే cesses వున్నాయనే అర్థము. దీనిపై పెద్ద చర్చకు ఆవశ్యకత ఏమీ లేదు. అసలు Act లో cesses వేయాలని వుంటె, rules లో వేయవద్దని amendments తేవడము అసందర్భముగా వుంటుంది. దీనిని అంగీకరించడానికి వీలులేదని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ యమ్. నాగిరెడ్డి : రూల్సులో తేవడానికి వీలులేదంటే కనీసము Act లో సవరణ తేవడానికి యత్నిస్తామని మంత్రిగారు చెప్పితే బాగావుంటుంది.

శ్రీ కె. వెంకటరావు : అలాగున చేయడానికి వీలుపడదని నేను సమాధానము చెప్పాను. ఈ పన్ను వుండవలసినదే.

*Mr. Speaker :* I shall put the amendment of Sri Nagi Reddy to vote.

The question is :

"Add the following explanation to Rule 3 : Special assessment under this Act does not include cesses."

The motion was negatived.

Sri M. Nagi Reddy demanded a poll and the House divided.

Ayes : 28 Noes : 66

The amendment was negatived.

## Rule 4

*Sri M. Nagi Reddy:* I beg to move

In sub-rule (2) of Rule 4, after the words 'presented to the' insert the words "Village Officers or to the."

4 వ రూల్ ప్రకారం తహసిల్‌దార్ రెవిన్యూ ఇన్‌స్పెక్టరు మొదలగు ఉద్యోగులకు దరఖాస్తు పెట్టుకోవాలని ఉంది. కొన్ని ఫిర్కాలలో 12, 15 మైళ్ళ వరకు పోవలసి వుంటుంది ఒకవేళ వారు వెళ్ళినప్పటికి రెవిన్యూ ఇన్‌స్పెక్టరు గారు camp లో వుంటారు. వారు నెలకు 20 రోజులు camp లోనే వుంటూ వుంటారు. రైతులకు అందుబాటులో Village Officer వుంటారు. Extents విషయంలోతప్ప అంకెలు ఇచ్చినప్పటికి Village Officers అయితే చెప్పటానికి వీలువుంటుంది. అందుచేత రెవిన్యూ ఇన్‌స్పెక్టరుకు గాక ఆ రెమిషన్ దరఖాస్తులు గ్రామ ఉద్యోగస్తులకు ఇస్తే సరిపోతుంది. అలా చేసినపుడు receive చేసుకొన్నట్లుగా ఆ ఉద్యోగులు రసీదు ఇవ్వాలని ప్రభుత్వం వారికి instructions ఇవ్వాలి లేకపోతే 'time అయిపోయింది దరఖాస్తు మాకు ఇవ్వలేదు' అని వారు అనవచ్చు. అందువల్ల ఆ instructions లో పిటిషన్ గ్రామ ఉద్యోగులకు ఇచ్చే అవకాశం కల్గించి రైతులకు సౌకర్యము కల్గించాలి. దీనిని మంత్రిగారు ఆమోదించాలని కోరుతున్నాను.

*Mr. Speaker:* Amendment moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం): దీనిలో 21 రోజులలో అప్పీలు చేసుకోవాలని వుంది. గ్రామాన్నుండి వెళ్ళి రెవిన్యూ ఇన్‌స్పెక్టరు, తహసిల్దారు చుట్టూ తిరగాలంటే అనేక ఇబ్బందులు కల్గుతున్నాయి. అందుచేత గ్రామోద్యోగులకే అప్పీలు చేసుకొంటె వారు ప్రతివారం గవర్నమెంటుకు రిపోర్టు పంపుతారు కాబట్టి ఆ రిపోర్టుతోపాటు దీనినికూడా పంపటానికి అవకాశం వుంటుంది. దీనిని మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు: అంగీకరించటానికి వీలులేదు. పట్వారీలకంప్లయింట్స మీద ఆధారపడే నేను దీనిని అంగీకరించటంలేను. Village officer కమ్మిపెడతారని ఇప్పుడే వారు చెప్పారు. వారిద్దరుకలసి కాగితాన్ని చింపితే యదార్ధం ఋజువవదు. వారికి అటువంటి chance ఇవ్వటంకోసమే Revenue Inspector దగ్గర పెట్టుకొంటే మంచిదని ఇది provide చేశాము.

*Mr. Speaker :* The question is :

"In sub-rule (2) of Rule 4, after the words 'presented to the', insert the words "Village Officers or to the."

The amendment was negatived.

*Rule 5*

*Sri M. Nagi Reddy* : Sir, I beg to move.

Add the following Explanation after sub-rule (1) of rule 5:—

*Explanation* : In case the remission officer failed to enquire into and decide the petition filed under rule 4 (2) the facts mentioned in the petition shall be treated as correct and necessary remission shall be granted."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి : అధ్యక్షా, దీనిలో పైరు కోసుకొనేందుకు 15 రోజులు ముందుగా రెమిషన్ దరఖాస్తు ఇచ్చుకోవాలి. అ 15 రోజులలోగా తహసిల్దారు ఒక నిర్ణయం చేస్తాడు అనివుంది. దరఖాస్తు ఇచ్చినా వారు 15 రోజులలో చూడకపోతే మిర్చి, పొగాకువంటి పంటలు రాలి ఎండిపోతాయి కనుక కోసికొని తీరాలి. కోసుకొన్న తరువాత వారువచ్చి పైరులేదు కాబట్టి రెమిషన్ ఇవ్వమని చెప్పవచ్చు. అందుచేత 15 రోజుల ముందువచ్చి చూడక పోతే తరువాత పిటిషన్‌లో ఎంత నష్టముందని వ్రాయబడుతుందో దానినంతా వాలిడ్‌గా తీసుకునేటట్లయినా అంగీకరించాలి. 15 రోజులు ముందుగా ఇవ్వాలనే బాధ్యత రైతుమీద పెట్టి దానిని పరిష్కరించే బాధ్యత అధికారులమీద పెట్టలేదు. ఏకారణంవల్లనైనా అధికారులువచ్చి ఆ 15 రోజులలోగా పంటను చూడకపోతే రైతు పైరును కోసుకొన్నా నూర్చుకొన్నా, ఆబాధ్యత రైతు మీద వుండకూడదు. రైతు పిటిషన్‌లో వ్రాసుకొన్న దానిని as it is గా అంగీకరించాలి.

శ్రీ కె. వెంకటరావు : ఆఫీసర్లు రాకుండా రు. 2-0-0 ఇస్తే మొత్తం ఇచ్చుకో వలసిన రు. 50-0-0 పోతుంది, అందుచేత దీనిని అంగీకరించను.

*Mr. Speaker :* The question is:

Add the following Explanation after sub-rule (1) of rule 5 :—

" *Explanation*: In case the remission officer failed to enquire into and decide the petition filed under rule 4 (2) the facts mentioned in the petition shall be treated as correct and necessary remission shall be granted."

The amendment was negatived.

*Sri V. Visweswara Rao*: Sir, I beg to move;

" In sub-rule (2) of rule 5, for the words 'where such yield is more than one-fourth of the normal yield no remission should normally be granted', substitute the words " where such yield is more than one-fourth and less than one-half of the normal yield, remission may be granted upto half the amount of assessment. When such yield is more than half of the normal yield no remission should normally be granted."

*Mr. Speaker:* Amendment moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: 1/4 కన్న ఎక్కువవుంటే దానికి రెమిషన్ ఇవ్వవని చెబుతున్నారు. అదనంగావేసే కమ్మర్షియల్ క్రాప్స్‌కు 4 వ వంతువుంటే సగం కూడవరకు రెమిషన్ ఇవ్వమని, 1/2 పంట పండితే పూర్తి రెమిషన్ ఇవ్వనవసరం లేదని move చేస్తున్నాను. అంటే 1/4 ను తీసి 1/2 అనే దానిని పెట్టాలని కోరుతున్నాను. పిటిషన్ పెట్టినా వారు చూడకపోతే తప్పకుండా అంత పన్ను వేసే అధికారం వుంది. తహసిల్దారుకు పిటిషన్ పెట్టుకున్నా ఆయనవచ్చి చూడకుండా పంట పండిందని మొత్తం పన్ను వేసిన సంఘటనలు అనేకం వున్నాయి. అందుచేత 1/4 వ వంతుకు తక్కువ పండితే దానిని మినహాయించాలని, 1/4 వంతుకు 1/2 కు మధ్య అయితే సగం రెమిషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Calculate చేసేటప్పుడు ఒక చిక్కు వస్తున్నది. 10 సెంట్లభూమిలో వేసిన పంటను లెక్కకడతారుగాని అంతకు తక్కువ అయితే కట్టరని చెప్పారు. ఒకదానిలో మిర్చి, పొగాకు, వేరుసెనగ వేసినపుడు మిర్చికి ఒక ధర, పొగాకుకు ఒక ధర, వేరుసెనగకు ఒక ధర వుంటుంది. ఒక పొలంలో ఎన్ని ఎకరాలున్నా ఎన్ని పంటలు వున్నా Maximum Taxable Capacity వున్న పంట ఒకటి వుంటే దానినిబట్టి తక్కిన వాటికి కూడా హెచ్చుపన్ను వేస్తున్నారు. ఏపంట extent ఎంతవుందో దానికే కడతామని చెప్పటం జరిగింది. కానీ అలా కట్టడంలో కూడా పొరపాటు

వస్తున్నది. ఏమంట specific గా ఎంటుంకో 10 సెంట్లకు లోపువుంటే కట్టమని చెప్పారు గాబట్టి దానిని గూర్చి ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు : దీనిని అంగీకరించడానికి వీలులేదు. రు 0-4-0 ల లోపు పండితేనే పూర్తి రెమిషన్, 0-4-0 నుంచి 0-6-0 ల వరకు పండితే 0-8-0 లు రెమిషన్ యివ్వబడుతుంది. విశాఖపట్టణం, శ్రీకాకుళంజిల్లాలలో కూడ అదేమాదిరి యివ్వబడినది. అంతకంటె ఎక్కువ యిచ్చుటకు వీలులేదు. రెమిషన్‌రూల్సు common గా ఉండాలి. Commercial crops ఒకరకం, యింకొకదానికి యింకొకరకం ఉంటే బాగుండదు

*Mr. Speaker :* The question is:

"In sub-rule (2) of Rule 5, for the words 'where such yield is more than one-fourth of the normal yield no remission should normally be granted', substitute the words "where such yield is more than one-fourth and less than one half of the normal yield, remission may be granted up to half the amount of assessment. When such yield is more than half of the normal yield, no remission should normally be granted."

The amendment was negatived.

*Rule 6*

*Sri V. Visweswara Rao* : Sir, I beg to move :

Add the following Explanation after rule 6 (c) :-

"*Explanation* :— The enquiry shall be conducted within the concerned Firka limits."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, రూలు 6 లో— enquiry ఎలా జరపాలో ఆ procedure యిచ్చారు. కాని ఎక్కడ జరపాలో లేదు. అది definite గా చెప్పకపోతే ఆఫీసర్సు తాలూకా ఆఫీసులో జరుపుతూంటారు. వాయిదా వేసినపుడల్లా తాలూకాఆఫీసుకు వెళ్ళుచుండవలెను. ఖర్చులు ఎక్కువై పోతాయి. అందువల్ల ఈ enquiry ఫిర్కా హెడ్‌క్వార్టర్సులో జరిపితే రైతులకు అందుబాటులో ఉంటుంది. ఫలితం సత్వరంగా తెలుస్తుంది. కాబట్టి ఫిర్కా హెడ్‌క్వార్టర్సులో జరపవలెనని యీ సవరణను ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు : ఈ పన్నువిషయంలో అజమాయిషీ జరుగుతూంటుంది. ఆఫీసర్లు గ్రామాలలో తిరుగుతారు. ఆ సందర్భంలో ఇలా enquiry చేస్తుంటారు. Extraordinary cases లో ఎక్కడో (within the taluk) వేస్తారు. ఈ సవరణ ఆమోదించి restrict చేస్తే కష్టము అవుతుంది. అందువల్ల అంగీకరించడానికి వీలులేదు

*Mr. Speaker :* The question is :

Add the following Explanation after Rule 6(c) :-

"*Explanation* :— The enquiry shall be conducted within the concerned Firka limits."

The amendment was negatived.

*New Rule 7*

మిస్టర్ స్పీకర్ : రూలు 7 క్రొత్తది కలపాలని అడుగుతున్నారు.

*Sri M. Nagi Reddy* : Sir, I beg to move :

Add the following as New Rule 7 :

"7. The service of any notice, or summons issued under the Act or under these rules shall be effected in any one of the following ways, namely—

(i) by delivering it or tendering it to the person concerned or to his agent or to any adult member of his family;

(ii) by tendering it to him by registered post acknowledgment due."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ యమ్. నాగిరెడ్డి : విచారణకు సమన్ చేయవచ్చును, witnesses ను విచారించి పరీక్ష చేయవచ్చును అన్నారు. కాని సమన్లు ఎట్లా serve చేయాలో ఇందులో వ్రాయలేదు. ఇప్పుడు అనేకరకాల రూల్సు వస్తున్నాయి. ప్రతి దానికీ సమన్సు ఎట్లా serve చేయాలో వ్రాస్తున్నారు. దీనికి వ్రాయలేదు. మా అమెండ్‌మెంటు ఇది :

"7. The service of any notice, or summons issued under the Act or under these rules shall be effected in any one of the following ways namely—

(i) by delivering it or tendering it to the person concerned or to his agent or to any adult member of his family;

(ii) by tendering it to him by registered post acknowledgment due."

ఆ సమన్సు వారికి అందాలంటే ఒక పద్ధతి ఉండాలి. జనరల్‌గా అనుసరిస్తున్న పద్ధతి ప్రతి రూల్సులోను ఉన్నది. దీనిలో లేదు. అందువల్ల మంత్రిగారు ఈ సవరణను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఏ విశ్వేశ్వరరావు : అధ్యక్షా ! Andhra Pradesh Land Revenue Surcharge Rules, టేబుల్ మీద పెట్టారు. రూలు 6 లో—

The service of notice or summons issued under the Act or under these rules shall be effected in any one of the following ways, namely:–

(i) by delivering it, or tendering it to the person concerned or to his agent or to any adult member of his family;

(ii) by affixing it at his last known place of residence;

(iii) by sending it to him by registered post acknowledgment due.

అని స్పష్టముగా ఉన్నది. కాని ఈరూల్సులో ఆవిషయం ఎక్కడా చెప్పలేదు. విచారణకు ఏపద్ధతి అనుసరిస్తారో, ఎలా నోటీసు serve చేస్తారో mention చేయకపోవడం అన్యాయం. అందువల్ల యీ అమెండ్‌మెంట్‌ను తప్పక అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె వెంకటరావు : ఇది ఇక్కడ అక్కరలేదు. రెవిన్యూ సమన్సు చట్టంలో ఆ provision స్పష్టంగా ఉన్నది. అది దీనికి వర్తిస్తుంది. అందువలన యీ సవరణను అంగీకరించటంలేదు.

*Mr. Speaker :* The question is :

"Add the following as New Rule 7:

"7. The service of any notice, or summons issued under the Act or under these rules shall be effected in any one of the following ways, namely—

(i) by delivering it or tendering it to the person concerned or to his agent or to any adult member of his family;

(ii) by tendering it to him by registered post acknowledgment due."

The amendment was negatived.

మిస్టర్ స్పీకర్ : ఈ రూల్స్‌కు ఇచ్చిన సవరణలన్నీ వీగిపోయినవి. అందుచేత ప్రభుత్వంవారు తయారుచేసిన నిబంధనలను యథాతథంగా సభవారి ఆమోదానికిగాను vote కు పెడుతున్నాను.

The question is :

"That the Andhra Pradesh Commercial Crops (Assessment) Rules, 1958 be approved."

The motion was adopted.

*The Andhra Pradesh Land Revenue (Surcharge) Rules, 1958.*

*Rule. 3*

*Sri M. Nagi Reddi*: Sir, I beg to move:

" At the end of rule 3, add the following explanation:

' *Explanation.*– The enquiry shall be conducted within the concerned Firka limits.'

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ యమ్. నాగిరెడ్డి : అధ్యక్షా! విచారణకొరకు 15, 20 ఊళ్ళను కలిపి ఫిర్కా లిమిట్ పెట్టితే బాగుంటుంది. తాలూకాకు, రెవిన్యూ డివిజనల్ హెడ్ క్వార్టర్సుకు పిలిపిస్తే, వెళ్ళివచ్చుటకు ఎక్కువ ఖర్చుఅయి బాధగా ఉంటుంది. అందువల్ల వేస్తేవేశారని కట్టవలసివస్తుంది. కాబట్టి ఫిర్కా హెడ్ క్వార్టర్సులో విచారణజరిపితే ఆ చుట్టుప్రక్కల గ్రామాలవారు రావడానికి సౌకర్యంగా ఉంటుంది. ఫిర్కాలిమిట్సులోపలనే విచారణ జరపాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. బి. నాగేశ్వరరావు (రాజమండ్రి) : అధ్యక్షా, రూలు (3) లో

(a) to issue a summon as in Form I requiring the attendance of any person at such enquiry and, or calling for the production of any document.

అనివున్నది. ఫారం I లో "before the undersigned on such and such a date" అనిఉన్నది. సమన్సు issue చేసిన తేదీకి, హాజరు కావలసిన తేదీకి మధ్య interval ఉండాలని, ఆ విషయం యిందులో చేర్చమని కోరుతున్నాను

శ్రీ కె. వెంకటరావు : అది రెవిన్యూసమన్సు చట్టములో ఉన్నది. దానికి ఏమీకష్టం ఉండదు. అందువలన వారు చెప్పినది ఇక్కడ అవసరంలేదు.

*Mr. Speaker :* The question is :

"At the end of Rule 3, add the following Explanation—

'*Explanation*: The enquiry shall be conducted within the concerned Firka limits.'

The amendment was negatived.

*Rule 5*

*Sri M. Visweswara Rao* : Sir, I beg to move :

" In sub-rule (1) of Rule 5, for the words 'Such appeal shall be duly stamped under the provisions of the Andhra Court Fees and Suits Valuation Act, 1956 or under any corresponding law in force', substitute the following :

'Such appeal shall not be liable to court-fee'."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ ఎ. విశ్వేశ్వరరావు : ఇందులో Court Fees Stamps అంటించాలని ఉన్నది. అదనంగా పన్ను వేస్తే అన్యాయం జరిగిందని అప్పీలు చేసుకోవాలంటే court fees stamps అంటించాలి. Commercial crops విషయంలో appeal చేసుకొంటే దానికి court fees stamps అంటించాలని ఏమీ mention చేయలేదు, ఇక్కడదీనికి court fees stamps affix చేయాలనడం న్యాయంకాదు. అదనంగా వేసిన పన్నువిషయమై సరిగా న్యాయం జరగాలని అప్పీలు చేసుకోవాలంటే stamps affix చేయవలెననుట న్యాయంగాలేదు. ఆంధ్రరాష్ట్రంలో యిటువంటి పన్నును వేసినప్పుడు జాయింటుపట్టాల సందర్భంలో ఒకరిమీదనే వేయడం,

అప్పీలు చేసుకొనవలసిన అవసరం రావడం, తరువాత అది విడదీసి పన్ను వేయడం, అనేక చిక్కుపరిస్థితులు ఏర్పడినవి. అనేక అప్పీళ్లు వచ్చినవి. అటువంటి చిక్కుపరిస్థితులు ఈనాడు ఏర్పడవచ్చును. అందుకు అప్పీలు చేసుకోవాలి. వేసిన అదనపుపన్నే కాకుండా ఈ court fees stamps ద్వారాకూడా income సంపాదించాలనుకోవడం న్యాయంకాదు. అందువల్ల court fees stamps లేకుండా అప్పీలు చేసుకొనే అవకాశం యివ్వాలని కోరాము

శ్రీ యన్. శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం - రిజర్వుడు)· కోర్టు ఫీజు స్టాంప్పుకుకూడ యింకా - అదనంగా ఖర్చుపెట్టాలంటే సన్నకారు రైతులకు కష్టంగా ఉంటుంది. కనుక పూర్తిగా తీసివేయమని అనను గాని, ఇంతకంటె తగ్గించమని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు : గౌరవసభ్యులు చెప్పినది అసలు ఫండమెంటల్ ప్రిన్సిపుల్‌కు వ్యతిరేకము గనుక, వారిసవరణను నేను ఒప్పుకోవటంలేదు.

*Mr. Speaker* : The question is :

"In sub-rule (1) of rule 5, for the words 'Such appeal shall be duly stamped under the provisions of of the Andhra Court Fees and Suits Valuation Act, 1956 or under any corresponding law in force', substitute the following :

'Such appeal shall not be liable to court-fee."

The amendmentwas negatived.

A poll was demanded and the House divided.

Ayes : 23; Noes : 57

The amendment was negatived.

*Sri M. Nagi Reddi* : Sir, I beg to move :

"For the existing sub-rule (2) of rule 5, substitute the following :

'If the Revenue Divisional Officer in hearing the appeal, considers that any future inquiry is necessary, he may make such inquiry himself only, and for this purpose the Revenue Divisional Officer shall exercise all such powers as the Tahsildar is empowered to exercise under rule 3.

*Explanation :* The inquiry shall be conducted within the concerned taluq limits."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ యం. నాగిరెడ్డి : అధ్యక్షా, "ఆర్. డి. ఒ కు అపీల్ చేసినట్లయితే, ఆయన విచారించవచ్చు; లేదా, లేక క్రిందిఆఫీసర్ కు పంపించవచ్చును" అని రూల్సులో ఉన్నది క్రిందిఆఫీసరు విచారణ చేసినతర్వాతనే, అది అన్యాయమని రెవిన్యూడివిజనల్ ఆఫీసర్ కు అపీల్ చేసుకోవటం జరుగుతున్నది. 'ఆయన పర్సనల్ గా వినాలి' అని రూల్సులో స్పష్టంగాలేదు. "ఆయన వింటే వినవచ్చు, లేదా క్రిందిఆఫీసర్ ను వినమని చెప్పవచ్చు" అని వ్రాయటంవల్ల న్యాయం జరగదు. ఒక ఆఫీసర్ చేసిన విచారణపై పైఆఫీసరుకు అపీల్ చేస్తే, ఆపైఆఫీసర్ తిరిగి క్రిందిఆఫీసర్ నే విచారణ చేయమంటే, ఏవిధంగా న్యాయం జరుగుతుంది? అలా కాకుండా, ఒక అపీల్ వచ్చినపుడు, రెవిన్యూడివిజనల్ ఆఫీసరే స్వయంగా విచారించాలి వారు తాలూకా హెడ్ క్వార్టర్సుకు నెలకు ఒకసారో, రెండుసార్లో వస్తూనేఉంటారు. అప్పుడు వారు అపీల్ ను విచారించవచ్చును. కాబట్టి

"If the Revenue Divisional Officer in hearing the appeal, considers that any future inquiry is necessary, he may make such inquiry himself only, and for this purpose, the Revenue Divisional Officer shall exercise all such powers as the Tahsildar is empowered to exercise under Rule 3."

అన్నది రూల్సులో పెట్టాలి. నేను ప్రవేశపెట్టిన సవరణను అంగీకరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు : ఇది అపీల్ వినటంకొరకు కాదండి. ఏదైనా ఇన్ఫర్మేషన్ కావలసివచ్చినపుడు రెవిన్యూడివిజనల్ ఆఫీసరే స్వయంగా వెళ్ళి తెలుసుకోకుండా అతని క్రిందిఆఫీసర్ ను వెళ్ళి తెలుసుకు రమ్మనవచ్చు. అంతే గాని ఆక్రింది ఆఫీసర్ వెళ్ళటం అపీల్ వినటంకొరకు కాదు. గౌ॥ సభ్యులు "The inquiry shall be conducted within the concerned taluk limits' అన్నారు. అది కొంతవరకు రీజనబుల్ గాఉంది. అది రూల్సులో పెట్టనక్కరలేదు. సాధ్యమైనంతవరకు తాలూకా లిమిట్ లోనే విచారణ చేయించుటకు ఇన్ స్ట్రక్షన్స్ పంపిస్తాము. సాధ్యమైనంతవరకు తాలూకా హెడ్ క్వార్టర్సులో విచారణ చేయవలసిందిగా సర్క్యులర్ పంపిస్తాము.

శ్రీ యం. నాగిరెడ్డి : మంత్రిగారు ఎస్యూరెన్స్ ఇచ్చారు కాబట్టి, నేను నా అమెండ్ మెంట్ ను విత్ డ్రా చేసుకొంటున్నాను.

(The amendment was, by leave of the House, withdrawn.)

*Rule 6*

*Sri V. Visweswara Rao :* Sir, I beg to move :

"Delete sub-rule (ii) of Rule 6."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: దీనివల్ల చాలా ఇబ్బందులు కలుగుతాయి. ఇది సరైనటువంటిది కాదని సివిల్ కోర్టుసకూడ చెప్పటం జరిగింది. ఉదాహరణకు, నేను హైదరాబాదులో ఉండగా, బెజవాడలో నా ఇంటికి నోటీసు ఇడితే, నాకు తెలియకపోయే అవకాశం ఉన్నది. నాకు నోటీసు అందకపోవటంవల్ల నేను నా కష్టసుఖాలు చెప్పుకోటానికి కష్టం అవుతుంది. కాబట్టి దీనిని తీసివేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు: అది తీసివేస్తే అసలు విచారణే జరుగదు. రెవిన్యూ సమన్సు యాక్టులోకూడ అదేవిధంగా పెట్టటం జరిగింది గనుక, దానిని తీసి వేయటానికి వీలులేదు.

*Mr. Speaker :* The question is :

"Delete sub-rule (ii) of Rule 6."

The amendment was negatived.

మిస్టర్ స్పీకర్: సవరణలన్నీ వీగిపోయినాయి. ఈ నిబంధనలను సభ ఓటుకు పెడుతున్నాను.

The question is :

"The Andhra Pradesh Land Revenue (Surcharge) Rules, 1958 be approved."

The motion was adopted.

*Amendments to the Andhra Land Revenue (Additional Wet Assessment) Rules, 1957.*

*New Rule 4*

*Sri V. Visweswara Rao :* Mr. Speaker, Sir, I beg to move :

"In line 5 of new rule 4, after the words 'rain-fed tank' insert the words, 'and non-perennial rivers'."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: అధ్యక్షా, 4 ఎ రూలులో "non-perennial rivers" కూడ చేర్చమని నేను సవరణ ఇచ్చాను. మన రాష్ట్రంలో అనేక వాగులు, వంకలు ఉన్నవి. కొన్ని మాసాలు మాత్రమే అందులో నీరు ప్రవహిస్తుంది. వర్షంకురిస్తే అందులో నీరు ప్రవహిస్తుంది, లేకపోతేలేదు. కాబట్టి వాటిక్రింద సాగుఅయ్యే భూములపై పన్నువేయటం సరైందికాదు. కనుక రూలు నాలుగులో "rain-fed tank" తరువాత "and non-pernnial rivers" చేర్చినందువల్ల ఏమీ ప్రమాదంలేదు. కావున "non-perennial rivers" కూడ చేర్చమని కోరుతున్నాను ఇదికూడ కలెక్టరుగారి డిస్క్రిషన్ క్రిందనే ఉంది కాబట్టి దీనిని చేర్చవలసిందిగా కోరుతున్నాను. నా సవరణను అంగీకరించ వలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం. నాగిరెడ్డి: అధ్యక్షా, ఉదాహరణకు మా పల్నాడు తాలూకా నడిపూడి దగ్గర నల్లవాగు ఉన్నది. దానిక్రింద పది ఎకరాలు; ఐదు ఎకరాలు వెట్ ఆయకట్టు ఉన్నది. ఈ సంవత్సరం కొంచెం వర్షాలు ఎక్కువ ఉన్నాయి కాబట్టి ఆ భూములలో పంట పండింది. గత సంవత్సరం వర్షం లేకపోవటం వల్ల పంట పూర్తిగా పోయింది. వర్షం కురిస్తేనే అక్కడ వాగులు ప్రవహిస్తాయి. లేకపోతే ఆ వాగులలో నీరు ఉండదు. ఆ వాగులలో 3, 4 నెలలుమాత్రమే నీరు ఉంటుంది. అందుచేత అక్కడ ఐదునెలలవరి, నాలుగునెలలవరి వేస్తూం టారు. దానిని దృష్టిలో పెట్టుకొని మంత్రిగారు "rain-fed tank" తోబాటు "and non-perennial rivers" ను కూడ చేర్చినట్లయితే బాగుంటుంది. కనుక మంత్రిగారు యీ సవరణను అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు: వారి సవరణను అంగీకరించటానికి వీలులేదు. దీనిని యీ డిఫినిషన్ క్రిందకు తీసుకురావటం కష్టసాధ్యమైన విషయము. ఎక్కడైనా ఇండివిడ్యువల్ కేసెస్‌లో ఏదైనా డిఫికల్టీ ఉంటే, దానిని ప్రభుత్వ దృష్టికితెస్తే, అందుకు కావలసినచర్యలు తీసుకోవటానికి అభ్యంతరంలేదు. యాక్టులో లేనిది, non-perennial rivers ను రూల్సులో చేర్చటంవల్ల ప్రయోజనం లేదు.

Non-pernnial rivers క్రిందఉన్న భూమిపైన పన్ను వేయవచ్చునా, లేదా, వేస్తే ఏరకంగా వేయాలి, అన్నది తరువాత నిర్ణయించుకోవచ్చును.

ఏదైనా ఇండివిడ్యువల్ కేసెస్ ప్రభుత్వ దృష్టికి తెస్తే, వాటినిగురించి ఆలోచించటానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. అంతేగాని non-perennial riversను దీనిలో చేర్చటానికి వీలుండదు,

*Mr. Speaker :* The question is:

"In line 5 of new rule 4 after the words 'rain-fed tank' insert the words' 'and non-perennial rivers'."

The amendment was negatived.

మిస్టర్ స్పీకర్ : సవరణ వీగిపోయింది ఈ నిబంధనలను సభవారి ఓటుకు పెడుతున్నాను.

The question is :

"That the amendments to the Andhra Land Revenue (Additional Wet Assessment) Rules, 1957, be approved."

The motion was adopted.

*Amendments to the Andhra Pradesh General Sales Tax Rules, 1957.*

మిస్టర్ స్పీకర్ : దీనికి సవరణలు లేవు. అందువల్ల ఈ నిబంధనలను సభవారి ఓటుకు పెడుతున్నాను.

The question is :

"That the Amendments to the Andhra Pradesh Sales Tax Rules, 1957 be approved."

The motion was adopted.

*The House will rise and meet again at 4 p. m. to-day*

(THE HOUSE RE-ASSEMBLED 4-00 P. M.)

*(Mr. Speaker in the Chair)*

*The Indian Stamp (Andhra Pradesh Extension & Amendment) Bill, 1958*

*Sri K. Venkata Rao :* Sir, I beg to move:

"That the Indian Stamp (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a first time."

*Mr. Speaker :* Motion moved.

శ్రీ కె. వెంకటరావు : మనదేశంలో పాతపద్ధతి రూపాయి, అణాల వ్యవహారం మారి, రూపాయి, నయాపైసలు రావడంవల్ల; Stamps అన్నీ కూడా నయాపైసల valuations లోనే రావలసిన ఆవశ్యకము ఏర్పడింది. ముఖ్యంగా దానికి సంబంధించే ఈ బిల్లు తమ ముందుకు తీసుకొనిరావడానికి కారణమైనది. అసలు Indian Stamp Act 1899 వ సంవత్సరంలో pass అయింది. ఆ Stamp Act పూర్తిగా ఇప్పటివరకు ఆంధ్రప్రాంతానికి apply అయ్యేది. హైద్రాబాద్ Act ప్రకారం Indian Stamp Act లోని కొన్ని భాగాలు మాత్రమే apply అయ్యేవి. ఇప్పుడు ఈ రెండింటినీ consolidate చేయడానికి, ఇప్పుడున్న rates ను నయాపైసలలోకి మార్చడానికి ఈ Bill తీసుకొనిరాబడింది. ఇలా మార్చడంలో చిల్లరపైసలు వచ్చినపుడు nearest mutiples to be equated to five naya paise చేశాము. ఇదివరకు మనం pass చేసిన అన్ని శాసనాలలోను కూడా ఇదే పద్ధతిని అవలంబించాము. దీనివల్ల ప్రభుత్వానికి మొత్తంమీద రూ. 5 లక్షలు మిగులుతుంది. అసలు ఈ Department ద్వారా సాలుకు రూ. 2,3 కోట్లు వస్తుంది. 4½ ఉంటే 5 చేయడంవల్ల, 5¼ ఉంటే 5 చేయడంవల్ల —ఈ విధంగా equation చేయడంవల్ల మనకు అయిదు కోట్ల రూపాయలు మిగులుతాయి. ఇంతకంటే దీనిలో వేరే ఏమీలేదు. ఈ వచ్చిన మార్పులు వేరే comparative statement book అచ్చువేసి అందరికీ సప్లయిచేయడం జరిగింది. దానినిబట్టి తమకు ఈ విషయాలన్నీ తెలుస్తాయి. పాత అణాలలో అచ్చువేసిన stamps అయిపోయాయి. పాత O· S. లో అచ్చువేసినవికూడా అయిపోయాయి. ఇప్పుడు ఈ బిల్లు pass చేస్తేనేకాని నయాపైసలలో అచ్చువేసిన stamps విడుదల చేయడానికి వీలు లేకుండా వుంది. అందువల్ల ప్రజానీకానికికూడా కష్టం ఏర్పడి ఉన్నది కనుక, త్వరలోనే ఈ బిల్లును ఏమీ సవరణలు లేకుండా ఆమోదించాలని సభవారిని నేను కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : అధ్యక్షా, మంత్రిగారు చెప్పినదంతా విన్నాను. వారు అచ్చువేసి పంచిపెట్టిన "బ్రోచర్" అంతా చదివాను. మామూలుగా ఆంధ్ర Act ను తెలంగాణాకు apply చేయడం అనేదే ప్రధానమైన "ప్రిన్సిపల్" అయినట్లయితే, మాకు ఎట్టి అభ్యంతరం ఉండేదికాదు. ఇందులో ఒక్క విషయం మంత్రిగారు కూడా గుర్తించాలి. ఇదివరకు తెలంగాణాలో ఉన్న Act లో ఒక విశేషం ఉంది. దానిని సరిగా పరిశీలించాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రూ. 500 ల వరకు తెలంగాణాలో ఆంధ్రప్రాంతంలోకన్న stamp duty తక్కువ. రూ 500 లకు

పైన ఆంధ్రప్రాంతంలోకన్న తెలంగాణాలో ఎక్కువ. ఇప్పుడు మంత్రిగారు రూ. 500 లకు మించిన మొత్తాలపై stamp duty ఎక్కువగానున్న తెలంగాణా పద్ధతిని తీసిపారేసి, తక్కువగానున్న ఆంధ్రాపద్ధతిని apply చేశారు. రూ. 500 లకు లోపల ఉన్నవాటికి ఆంధ్రాపద్ధతిలో ఎక్కువ ఉన్నది. దానిని apply చేశారు. ఇది చాలా injustice. రూ. 500 లకు పైబడిన మొత్తాలపై కూడా stamp duty పెంచిఉంటే బాగుండేది. కాని అది చేయలేదు. ఇప్పుడు మనం అనుకొనే Progressive Taxation System లో పైకిపోయినకొలదీ ఎక్కువ tax విధించాలి. ఆప్రకారంచేస్తే మరోవిధంగా ఉండేది మంత్రిగారు ఆ సిద్ధాంతాన్ని దీనిలో ప్రవేశపెట్టలేదు. బహుశా దానిని క్షుణ్ణంగా పరిశీలించడానికి వ్యవధి లేకనో, మరేకారణమో అయి ఉంటుందని భావిస్తున్నాను. అందుకు మంత్రిగారు మళ్ళీ సవరణలు ఎప్పుడో చేసేదానికన్న ఇప్పుడే చేస్తే బాగుంటుంది. తరువాత ఎప్పుడో తెచ్చే సవరణలవల్ల ఇప్పుడున్న duty హెచ్చుతుందే కాని తగ్గదు. తెలంగాణా Act లోని progressive taxation ను తీసివేసి regressive గా తీసుకొని రావడం జరిగింది. కావలిస్తే examples quote చేస్తాను. మంత్రిగారు చూడవచ్చు. మాకు ఇచ్చిన "బ్రోచర్" లో 25 వ పేజీలో చూసినచో రూ 10 ల నుంచి రు. 50 ల వరకు ఆంధ్రలో 12 అణాలు ఉంది; తెలంగాణాలో 8 అణాలు ఉంది. దానిని 75 నయాపైసలక్రింద మార్చారు. అదేవిధంగా ఆంధ్రలో రు. 1-8-0 ఉన్న మొత్తానికి తెలంగాణాలో రు. 1-0-0 ఉంది. ఇప్పుడు దానిని రు 1-8-0 గా చేశారు రూ. 500 ల నుంచి రు, 600 ల వరకు ఆంధ్రలో రు. 9 లు ఉంది. తెలంగాణాలో రు. 9-8-0 ఉంది. ఇప్పుడు దానిని రు. 9 లుగా మార్చారు. పెద్దపెద్ద transactions జరిగేటప్పుడు ఎక్కువ tax రాబట్టడానికి బదులు, తగ్గించివేశారు. సామాన్యంగా కొద్దిగా అమ్ముకొనేవారిమీద, కొనుక్కొనేవారిమీద ఎక్కువ tax పడే పద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ విషయాన్ని ఎక్కువగా విపులీకరించవలసిన అవసరంలేదు. 37, 38, 47, 51 పేజీలలో, ఈవిషయం స్పష్టంగా గోచరిస్తున్నది. ఊరికే టైముఖర్చుపెట్టడం నాకు యిష్టంలేదు. కాబట్టి, మంత్రిగారుచూచి సరియైన సమాధానం చెప్పగలరని ఆశిస్తున్నాను. ఈసందర్భంలోనే ఇంకొకవిషయంకూడ, మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. నయాపైసలలోకి మార్చినప్పుడు కొద్దిగా అన్యాయం జరిగినది. Equivalent నయాపైసకు మారుస్తున్నారని నేను అనుకొన్నాను. అంటే మూడుఅణాలు ఉన్నచోట 19 నయాపైసలకు బదులుగా 20 నయాపైసలు చేసినట్లయితే ఫరవాలేదు. అది nearest గా

ఉంటుంది. కాని ఇక్కడ అలా జరగలేదు. 11, 12 నయాపైసలు ఉంటే దానిని 15 క్రింద చేశారు. 11, 12 నయాపైసలు ఉన్నప్పుడు 10 క్రింద చేయడం వల్ల nearest 5 నయాపైసలకు మార్చినట్లు ఉంటుంది. అలా చేయడం న్యాయం. అలా తీసుకోకుండా, Highest Multiple తీసుకొన్నారు. ఇది ఏమాత్రం సరియైనది కాదనిమాత్రం చెబుతున్నాను. ఈరెండింటిని మార్చడానికి మంత్రిగారు ఒప్పుకొన్నట్లయితే, ఈబిల్లును ఆమోదించడానికి మాకేమీ అభ్యంతరంలేదు. పోనీ "మాకు డబ్బులేదు, ఈ Taxation వల్ల పెద్దవాళ్ళమీద ఎక్కువ వేస్తున్నాం" అంటే అది బాగుంటుంది అలాచేయలేదు. తెలంగాణాలో తక్కువ రేటు ఉన్నప్పుడు ఆంధ్రలోని ఎక్కువరేటు ఎందుకు తీసుకొనివచ్చి పెట్టారు? ఎక్కువ Tax కావాలని అనుకొన్నప్పుడు రెండుచోట్లకూడ ఎక్కువగాఉన్నదే తీసుకోవలసి యున్నది. అలా జరగలేదు. సాధారణంగా జమాఖర్చుల లెక్కలలోకూడ nearest అంకె వేస్తారుగాని, highest వేయరు, మీరు ఈవిధంగా చేయడంవల్ల పెద్దవాళ్లమీద Taxes తగ్గిస్తున్నారని అనుకోవడానికి అవకాశం యిస్తున్నారు. అందుచేత ఈవిషయాలను మంత్రిగారు పరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. నరసింహ అప్పారావు (పాలకొండ): అధ్యక్షా! మంత్రిగారు తీసుకొనివచ్చిన ఈ బిల్లును నేను బలపరుస్తున్నాను. తెలంగాణా, ఆంధ్ర అనే ప్రశ్న ప్రతిదానిలో ఉదయించకుండా, ఈరెండు ప్రదేశాల చట్టాలను సమన్వయించాలనే ఉద్దేశ్యం చాలమంచిది. ఈ నాడు తెలంగాణా, ఆంధ్ర అనే భేదం లేకుండా చేయవలసిన అవసరం ఉన్నది. ఇదివరలో అనేక బిల్లులు ఈ రెండు ప్రాంతాలను కలుపుతూ తీసుకొనివచ్చారు. అదేవిధంగా ఈ బిల్లుకూడ వచ్చింది. అందుచేత ఏమీమార్పులేకుండా ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను. మామూలుగా ప్రతిపక్షంవారు, కమ్యూనిస్టు పార్టీవారు ఏదో చెప్పాలి కాబట్టి విధంగా చెప్పారు. అసలు ఒకమాటకూడ చెప్పకపోతే బాగుండదని ఆ విధంగా అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: మేము చెప్పినది పూర్తిగా విని, పేరుపెట్టి సమాధానంగా చెబితే మంచిదే! ఏదో ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతూ, 'ప్రతిపక్షంవారు' ఆ విధంగా అన్నారు' అని చెప్పడం భావ్యం కాదు.

శ్రీ పి. నరసింహ అప్పారావు: నేను వినే చెబుతున్నాను. అందుచేతనే ఈ బిల్లును పూర్తిగా బలపరుస్తున్నాను. ఏ విధమైన మార్పులేకుండా దీనిని సభ్యులు ప్యాసుచేయాలని కోరుతున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఏ బిల్లును ప్యాసు చేయమని కోరుతున్నారు ?

శ్రీ పి. నరసింహ అప్పారావు: ఆంధ్ర, తెలంగాణా stamp act లను సమన్వయంచేస్తూ మంత్రిగారు బిల్లు తీసుకొనివచ్చారు. దానిని బలపరచమని కోరుతున్నాను. దీనివల్ల 4, 5 లక్షల రూపాయలకంటె ఎక్కువ రాబడి కనుపించడంలేదు. దీనినే ఆమోదించాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు - జనరల్): అధ్యక్షా, ఈబిల్లును తీసుకొనిరావడంద్వారా, నరసింహ అప్పారావుగారు చెప్పినట్లుగా ఆంధ్ర, తెలంగాణాలలో విడి, విడిగా ఉన్నపన్నుల విధానాన్ని సమన్వయ పరచడానికి ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఎవరికి అభ్యంతరంలేదు. ఆంధ్ర, తెలంగాణా అనే విభేదాలతో గోలచేసుకొనేదానికన్న, ఈ రెండు ప్రాంతాలను కలిపి తీసుకొనిపోయే ప్రయత్నాన్ని నేను అభినందిస్తున్నాను. కాని బిల్లు చదవకుండా, దానిలోవున్న విషయాలు తెలుసుకోకుండా, ప్రతిపక్షం మీద ఉత్తగా అభాండాలు వేయడం ఎవరికైనా న్యాయంకాదు, ధర్మం కాదని చెబుతున్నాను ఈ బిల్లులో 12 నయాపైసలు ఉన్నచోట 15 n. P. లు వేశారు. ఈ బిల్లులో ఎక్కడచూచిన పైకి కలపడానికే ప్రయత్నం చేశారు కాని, క్రిందికి తగ్గించడానికి ప్రయత్నం చేసినట్లు కనుపించ లేదు. మూడణాలన్నచోట, 19 నయాపైసలకు బదులు, 20 పైసలు అంటే, దానినీ అర్థంచేసుకోగలము. కాని 12 n.P. లు ఉన్నచోట 15 n.P. లు వేశారంటే దానిని కేవలం పెంచాలనే దృష్టితో చేసినట్లు కనిపిస్తుంది గాని, తగ్గించడానికి ప్రయత్నం చేసినట్లు అసలు గోచరించదు. "Round figure చేయడానికి అలాచేశాము" అని వారు చెప్పడానికి ప్రయత్నించారు. Round figure చేయడానికి నిజంగా ప్రయత్నం చేసినట్లయితే కొన్నిచోట్ల పెంచడం, కొన్నిచోట్ల తగ్గించడం జరిగిఉండాలి. తప్పనిసరిగా అటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. కాని అటువంటిది ఏమీ ఇందులో కనపడడంలేదు. తెలంగాణాలో ఇంతవరకు ఉన్న పద్ధతి ప్రకారం చిన్నవాళ్ళకు **Stamp duty** తక్కువగా ఉన్నది. పెద్ద వాళ్ళకు ఎక్కువగా ఉన్నది. ఇప్పటి మార్పువల్ల చిన్నవాళ్ళకు ఆంధ్ర ప్రాంతచట్టాన్ని వర్తింపచేయటంతో, ఎక్కువ చెల్లింపవలసివస్తుంది. అలాగే హైదరాబాదులో, పెద్దవాళ్ళకు ఎక్కువ ఉన్నది. అది ఆంధ్రప్రాంతానికి వర్తింపజేసినట్లయితే బాగుండేది. అలా జేయలేదు. దీనివల్ల డబ్బు ఉన్నవాళ్లకు తగ్గించడం, బీదలపై ఎక్కువజేయడం జరిగింది.

ప్రభుత్వానికి నిజంగా డబ్బు ఎక్కువకావాలనేదృష్టి ఉన్నట్లైతే, హైదరాబాదుచట్టంలో ఎక్కువపన్ను ఉన్నపద్ధతి ఆంధ్రప్రాంతానికి వర్తింపచేయవచ్చును కదా! అలా చేయడం జరగలేదు. ధనవంతులకు ఈ బిల్లు ద్వారా సౌకర్యాలు కలుగజేస్తున్నారు. క్రిందివాళ్ళ మీద భారం మోపుతున్నారు. వీలున్నంతవరకు క్రిందివర్గాలకు సౌకర్యాలు కలుగ జేయడానికి ప్రయత్నించాలి. ధనం మూలుగుతున్న వాళ్ళదగ్గరనుంచి ఎక్కువరాబట్టడానికి ప్రయత్నం చేయాలి ఆ విధంగా ఇందులో జరగలేదు. కాబట్టి మంత్రిగారు మరల పరిశీలించాలని కోరుతున్నాను. క్రింది వర్గాలకు ఈ బిల్లు ద్వారా భారం తగ్గేటట్లు చేసి, ఆ విధంగా ప్రజా సహకారం పొందాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకట్రావు : అధ్యక్షా, ఇది Commercial Department. ఒక అణా యిచ్చి పండ్లు కొనుక్కుంటే రెండు పండ్లు యిస్తాడు. రూపాయి యిచ్చి కొన్నట్లయితే 32 పండ్లు యివ్వక 36 పండ్లు యిస్తాడు. అదేసూత్రాన్ని ఇందులో adopt చేశారు. కొన్ని కొన్ని marginal adjustments చేయడం తప్ప, ఇందులో ఒక ప్రత్యేకమైన వర్గముమీద, ఈభారం మోపాలనే ఉద్దేశం మాత్రం ప్రభుత్వానికిలేదు. ఇందులో వున్న విషయాన్నీ మీకు మొట్టమొదటే మనవిచేసి ఉన్నాను. మల్టిపుల్ ఆఫ్ 5 నయాపైసలు చొప్పున తీసుకొని, మొదటే 5 న. పై. స్టాంపులు అచ్చువేయడంవల్ల ఈ change కనపడుతోంది. దీనివల్ల వచ్చిన తేడాతప్ప, మిగిలినది ఏమీలేదు. జనరల్ గా పన్నులు అభివృద్ధి చేసుకోవలసివచ్చినప్పుడు, ఎవరిమీద తక్కువవేయాలి, ఎవరిమీద ఎక్కువ వేయాలి అన్నది అప్పుడు చూచుకోవచ్చు. ఇప్పుడు మాత్రం, ఆంధ్ర తెలంగాణా చట్టాల సమన్వయంలో వచ్చిన తేడా తప్ప మరేమీలేదు. ఇందులో క్రొత్తగా తీసుకొనివచ్చి, అధికమైనభారం ఎవరిమీద మోపబడలేదు. అసలు O. S. ను I. G. లోకి మార్చినప్పుడే ఎక్కువ తేడా వచ్చింది. లేకపోయినట్లయితే 5 లక్షల రూపాయలు తేడా కనిపించేదికాదు. ఈ క్రొత్త స్టాంపు యాక్టువల్ల పన్నులు పెంచాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని మరొకసారి మనవిచేస్తున్నాను. ఈ ఎడ్జస్టుమెంట్సు చేయడంలో కొన్ని ఇన్ కాంగ్రుయిటీస్ ఉన్నాయి. దానిని నేనుకూడ ఒప్పుకుంటాను. 17 న.పై. లను 20 క్రింద చేయడంలోగాని, 12 న.పై. లను 15 న.పై. లకు మార్చడంలో గాని కొంత తేడా ఉన్నది. కాని యింకోమార్గంలేక ఆవిధంగా చేయవలసి వచ్చింది. మల్టిబుల్ ఆఫ్ 5 నయాపైసలు అనుకొని చేయడంవల్ల, ఈవిధంగా చేయవలసివచ్చింది. అర్థమిటికల్ గా యింకోరకంగా చేయడానికి వీలు ఉన్నట్లయితే ఈ భారం ప్రజలమీద ప్రభుత్వం మోపి ఉండేదికాదు. అసలు

ముందు నయాపైసలలోకి మార్చుకొన్నతరువాత, ఎవరికైన ఈ పన్నుల నుండి మినహాయింపు యివ్వాలనిగాని లేక ఒక ప్రత్యేకమైన వర్గానికి ఈ పన్నులు తగ్గించాలనే విషయంమీదగాని, మనం వేరే చర్చ చేసుకోవచ్చు. ఇదిమాత్రం కేవలం నయాపైసలలోకి మార్చుటవలన వచ్చినతేడా తప్ప మరేమీకాదు. అయిదుపెట్టి భాగించడానికి వీలుగా వుంటుందనే ఉద్దేశ్యంతో మాత్రం చేయబడింది. డాక్యుమెంట్సులో అనేక రకాలున్నాయి. పవర్ ఆఫ్ అటార్నీ ఉన్నది; అది ఒక రకమైన డాక్యుమెంటు. సేల్ డీడ్ యింకో రకమైన డాక్యుమెంటు. వీటిని మళ్ళీ equalise చేయడానికి marginal adjustments ఏమైన ఉన్నట్లయితే వాటిని సరిజేయడానికి, గౌరవ సభ్యులు కొంతమంది, యిప్పుడు ఎంత శ్రద్ధగా చదివినారో అలాగే చదివి, సలహాలు యిస్తే, ప్రభుత్వం ఆలోచించడానికి ఏ విధమైన అభ్యంతరం ఉండదు. ప్రస్తుతం ఈ బిల్లువల్ల ప్రభుత్వానికి వెంటనే వచ్చే లాభంకూడ ఏమీ లేదు. అందుచేత నేను చెప్పిన అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకొని సభ్యులు, ఈ బిల్లును ఆమోదించవలసినదిగా కోరుచున్నాను.

*Mr. Speaker :* The question is :

"That the Indian Stamp (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a first time."

The motion was adopted.

*Sri K. Venkata Rao :* Sir, I beg to move :

"That the Indian Stamp (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a second time."

*Mr. Speaker :* The question is :

"That the Indian Stamp (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958 be read a second time."

*Mr. Speaker :* Motion moved.

(Pause)

The motion was adopted.

*Clauses 2, 3, 4, 5, 6, 7 and 8*

*Mr. Speaker :* I shall now put Clauses 2,3,4,5,6,7 and 8 to the cote of the House.

The question is :

"That clauses 2,3,4,5,6,7 and 8 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 2,3,4,5,6,7 and 8 were added to the Bill.

Clause 9

*Sri Pillalamarri Vekateswarlu :* Sir, I beg to move the following amendment:

"(1) "Delete clause 9".

(2) In line 7 of clause 9, for the words 'next higher' substitute the word "nearest".

*Mr. Speaker :* Amendments moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు. అధ్యక్షా, క్లాజు 9 కి రెండు సవరణలు ఇచ్చాము. Delete clause 9 అని ఒకటి Next-higher multiple అనే బదులు nearest multiple అని పెట్టవలెనని ఒకటి. మంత్రిగారు చెప్పినది విన్నాము. నా explanation కూడా వినాలని కోరుతున్నాను. Multiple రూపములో ఉండడంకోసం ఈరకంగా పెట్టామని మంత్రిగారు అన్నారు. 16ను 20 చేయవచ్చును; 15 కూడా చేయవచ్చును. ఏదైనా multiple of five అవుతుంది. 16ను 20 చేయడంవల్ల ఒక్కసారి 4 పెంచినట్లు అవుతుంది. అందువల్ల 16 ను మార్చునపుడు 15 కు, 18 ని కాని 19 ని కాని మార్చవలసివస్తే 20 కి మారిస్తే న్యాయంగా ఉంటుంది. అందుచేత nearest multiple కు మార్చాలనే సవరణను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు : అధ్యక్షా, Justice ఉంటే నేనే ఒప్పుకుంటాను. అంతా marginal adjustment మాత్రమే. Taxation Enquiry Committee వారు next highest multiple కు మార్చాలని వ్రాశారు. ఇండియా ప్రభుత్వం వారుకూడా అదేరకంగా instructions ఇచ్చారు. దీనివల్ల మహత్తరమైన కష్టం ఎవరికైనా వస్తుంది అంటే ఇండియాప్రభుత్వంవారికి వేరేవ్రాసి ఉందుము. దీనివల్ల అంతగా కష్టంఉండదు. కనుకనే ఈరకంగా సవరణ తెచ్చినాము. దీనిని మార్చాలంటే calculations అన్నీ మొదటికివస్తాయి. గౌరవ సభ్యులు మాకష్టాన్ని కూడా గమనించి దీనినే ప్రస్తుతం accept చేయాలని కోరుతున్నాను.

*Mr. Speaker :* The question is :

"(1) Delete Clause 9"

(2) "In line 7 of Clause 9, for the words 'next higher' substitute the word "nearest".

The amendments were negatived.

*Mr. Speaker :* The question is :

"That Clause 9 do stand part of the Bill.

The motion was adopted.

Clause 9 was added to the Bill.

*Clause 10*

*Sri Pillalamarri Venkateswarlu*: Sir, I beg to move :

"Add the following proviso at the end of Clause 10.

"Provided that where the amount of the property does not exceed Rs. 500 (Rupees five hundred) the existing rates in Hyderabad Act shall be made applicable throughout the State."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈవిషయమై ఇంతకుముందే చెప్పాను. ఇంకొక సవరణకూడా ఇచ్చేవారమే; కాని Tax పెంచడానికి సవరణ ఇవ్వడానికి వీలులేదు కనుక ఇవ్వలేదు. నా ఉద్దేశప్రకారం తెలంగాణాలో అమలులోవున్న చట్టాన్ని in toto అమలుచేసినా బాగాఉండేది. పై వారిపై tax బాగా పెరగాలి, క్రిందివారిపై తగ్గాలి అనే సిద్ధాంతం అందులో ఉన్నది. ఆంధ్రలో అమలులోవున్న చట్టాన్ని extend చేయడంవల్ల చిన్నచిన్న transactions చేసుకునేవారికి నష్టం కలిగేటట్లున్నది. రు 500 లు పైబడిన transactions కు కూడా తెలంగాణా చట్టాన్ని అమలుచేస్తే మా అభ్యంతరం ఉండదు. ప్రభుత్వమే అటువంటి సవరణఇస్తే మేము అంగీకరిస్తాము రు 500 లు లోబడిన transactions విషయంలో తెలంగాణా చట్టంలోని రేట్లను అమలు చేయాలనే మా సవరణను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. యల్. నరసింహారావు: అధ్యక్షా, ఈ సవరణ చాలా ముఖ్యమైనది. దీనిని మంత్రిగారు sympathetic గా ఆలోచించవలసిన అవసరం ఉన్నది. ఈ బిల్లును అవకాశంగా తీసుకుని రు. 500 లోబడిన transactions అన్నింటిపై tax పెంచి కళా వెంకటరావుగారు బీదవారిపై ధ్వజం ఎత్తారని చెప్పడానికి అవకాశం కల్పించారు. రు. 500లకు లోబడిన transactions సాధారణంగా పేదవారిమధ్య జరిగేవిగా ఉంటాయి. తెలంగాణా చట్టాన్నే ఆంధ్రకు కూడా అనువర్తించినట్లయితే అక్కడ వారికి కొంత సౌకర్యం కలిగించినట్లుండేది. ప్రభుత్వం తెచ్చిన సవరణవల్ల పేదవారిపై ప్రభావం పడదని మంత్రిగారు

ఏమైనా లెక్కలు చూపిస్తే చూపించవచ్చును. మా అభ్యంతరం లేదు. మాకు స్పష్టంగా పేదవారిపై tax పెంచుతున్నట్లే కనిపిస్తున్నది ఈ సవరణను అంగీకరించడం ద్వారా పేదవారికి తోడ్పడాలని కోరుతున్నాను.

శ్రీ కె వెంకటరావు : అధ్యక్షా, నాకూ బీదవారిపై ప్రేమ లేకపోలేదు. సమయం దొరికినప్పుడు నేను advantage తీసుకోడానికి ప్రయత్నం చేస్తాను. ఇది ఆ రకమైన విషయంకాదు Tariff rate slab మీద వస్తుంది. లేకపోతే to get at the lower rate documents value divide చేస్తారు అంతే కాని ఇది ఒక పెద్దవిషయంకాదు. Technical defect దృష్ట్యా పెట్టినదే కాని ఏదో రెండు మూడు లక్షలు పోగొట్టుకోడానికి పెద్ద అభ్యంతరం లేదు. పేదవారిని కష్టపెట్టాలనే అభిప్రాయంకాదు. ప్రస్తుతం work చేసి చూద్దాము. పెద్దచిక్కు ఏమైనా ఉంటే I am prepared to review the whole matter.

*Mr. Speaker :* The question is:

Add the following proviso at the end of Clause 10.

"Provided that where the amount of the property does not exceed Rs. 500 (Rupees five hundred) the existing rates in Hyderabad Act shall be made applicable throughout the State".

The amendment was negatived.

*Mr. Speaker :* The question is :

"That Clause 10 do stand part of the Bill."

The motion was adopted.

Clause 10 was added to the Bill.

*Clauses 11, 12, 13 Schedule, Clause 1 and Preamble*

*Mr. Speaker :* The question is :

"That Clauses 11, 12, 13 and Schedule, Clause 1, (Short title) and the preamble do stand part of the Bill."

The motion was adopted.

Clauses 11, 12, 13 and Schedule, Clause 1 (Short title) and the preamble were added to the Bill.

*Sri K. Venkata Rao :* I beg to move:

"That the Indian Stamp (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958, be read a third time and passed."

*Mr. Speaker :* Motion moved.

శ్రీ కె వెంకటరావు: ఉన్న కష్టాలను నేను మనవిచేశాను. నాకు చాల సంతోషముగా వుంది. Opposition సభ్యులు నాతో co-operate చేసి నందుకు నా కృతజ్ఞతను తిరిగి వెల్లడించుకొంటున్నాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మా దృక్పథము మేము చెప్పాము. ప్రభుత్వానికి బాగా majority వుంది. Pass చేసుకొన్నారు. చేసుకోనివ్వండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: ఇప్పుడు Stamp Duty Bill మనము pass చేస్తున్నాము. Registrations విషయంలో duty కన్న illegal గా వసూలు చేస్తున్నది జాస్తిగా వుంది. ప్రతివానికి తెలుసు. రంగారెడ్డిగారు లంచగొండి తనాన్ని గురించి చెబుతూ పెరగలేదని, తగ్గలేదని చెప్పారు. Sub-Registrar ఆఫీసుకుపోతే ఈ విషయము ఒప్పుకొనడానికి అవకాశము వుండదు

శ్రీ కె. వెంకటరావు: Registration fees అడుగుతున్నారు. అంతే.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: Registrar కు ఇచ్చేది ఇచ్చివేస్తే stamp duty తక్కువ పెట్టుకొనడానికి అంగీకరిస్తాడు. అటు ప్రభుత్వానికి రాకుండా పోతోంది, ఇటు ప్రజలకు వదులుతోంది. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావాలని నా అభిప్రాయము.

శ్రీ కె. వెంకటరావు: నేను మొన్ననే మనవి చేశాను. ఈ శాఖలో కొంత corruption వుంది. ఈ corruption ను తగ్గించడానికి యువకుడు అయిన ఒక ఆఫీసరును Inspector General of Registration గా వేశాము. ఇప్పటికే 7 గురిని suspend చేశాడు. కొత్తపద్ధతులు అవలంబిస్తాము. ఈ విషయంలో నా మిత్రులు చెప్పిన సలహాలను గుర్తు వుంచుకొని చర్య తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

Mr. *Speaker* : The question is:

"That the Indian Stamp (Andhra Pradesh Extension and Amendment) Bill, 1958, be read a third time and passed."

The motion was adopted.

మిస్టర్ స్పీకర్: ఈసభ 19-12-1958 వ తేదీ ఉదయం 9-00 గంటల వరకు వాయిదా వేయడమైనది.

*(The House then adjourned to meet again at* 9-00 *A. M. on* 19-12-1958.*)*